E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 21-4 - 2024 పేజీలు : 12

Digital Edition






E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ — డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 21-4 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి
9948686969



# ఉపశమనం!




## అంతు చిక్కని సీమనాడీ :ఏక పక్షం కష్టమేనట

కలియుగ భూ వైకుంఠం తిరుపతి వేంకటాచలం.. అవని కైలాశం శ్రీశైలం .. సీమకే మకుటం వీరబ్రహ్మేంద్ర స్వామి బైరాగి తత్వం.. ఆధ్యాత్మిక చింతనలో ఎంత ఘనమో, శత్రువు పతనం తప్పని పౌరుషాల గడ్డ జీవగడ్డలో ఆధిపత్య సమరం నెలకొంది. విజయమే గానీ.. వీర స్వర్గం ఎరుగుని రాయలసీమ ఎన్నికల కురుక్షేత్రంలో ఇప్పుడు ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న ఏక పక్ష ఆధిపత్యానికి ఈ ఎన్నికల్లో తెర పడుతుందా! లేదా? ఒకరి కంచుకోటలపై మరొకరు దండయాత్ర జరిపితే.. గెలుపు ఎవరిది? మళ్లీ పాత కథే చర్విత చరణమా? కొత్త అధ్యాయం పురుడు పోసుకుంటుందా? ఈ పశ్నలపైనే ఏపీలో చర్చోప చర్చలు జరుగుతున్నాయి. వివరాలు 2లో

అంతు చిక్కని
సీమనాడీ :ఏక పక్షం కష్టమేనట
కలియుగ భూ వైకుంఠం తిరుపతి వేంకటాచలం.. అవని కైలాశం శ్రీశైలం .. సీమకే మకుటం వీరబ్రహ్మేంద్ర స్వామి బైరాగి తత్వం.. ఆధ్యాత్మిక చింతనలో ఎంత ఘనమో, శత్రువు పతనం తప్పని పౌరుషాల గడ్డ జీవగడ్డలో ఆధిపత్య సమరం నెలకొంది. విజయమే గానీ.. వీర స్వర్గం ఎరుగుని రాయలసీమ ఎన్నికల కురుక్షేత్రంలో ఇప్పుడు ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న ఏక పక్ష ఆధిపత్యానికి ఈ ఎన్నికల్లో తెర పడుతుందా! లేదా? ఒకరి కంచుకోటలపై మరొకరు దండయాత్ర జరిపితే.. గెలుపు ఎవరిది? మళ్లీ పాత కథే చర్విత చరణమా? కొత్త అధ్యాయం పురుడు పోసుకుంటుందా? ఈ పశ్నలపైనే ఏపీలో చర్చోప చర్చలు జరుగుతున్నాయి. వివరాలు 2లో



## కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోంది... నెమ్మదిగా జైల్లోనే మరణించేలా చేస్తున్నారు: ఆమ్ ఆద్మీ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్

డయాబెటిస్‌తో బాధపడుతున్న కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడానికి జైలు అధికారులు నిరాకరిస్తున్నారన్న సౌరభ్ అవయవాలపై ప్రభావం పడి అనారోగ్య సమస్యలతో నెమ్మదిగా మరణించేలా కుట్ర చేస్తున్నారని ఆరోపణకేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వకపోవడం వల్ల గుండె, కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యాఖ్య



## బీఆర్ఎస్ అందుకే చిత్తుగా ఓడిపోయింది: ఈటల రాజేందర్

ప్రధాని మోదీ ముచ్చటగా మూడోసారి

ప్రమాణ స్వీకారం చేయబోతున్నారన్న ఈటల

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలని విమర్శ

రాహుల్ గాంధీ ప్రధాని అవుతారనేది పగటి కలే అన్న ఈటల రాజేందర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన అహంకారంతో సహచర మంత్రులను, నాయకులను, ప్రజలను మరిచిపోయారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయారని మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు.

వివరాలు 2లో




## తెలంగాణ సీఎంగా చెబుతున్నా...

## ఉదయనిధి స్టాలిన్ లాంటి వారిని శిక్షించాలి: 'సనాతన' వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

టైమ్స్ నౌ ఇంటర్వ్యూలో ఉదయనిధి స్టాలిన్ 'సనాతన ధర్మ' వ్యాఖ్యలపై రేవంత్ స్పందన ఉదయనిధి వ్యాఖ్యలు సరికాదు... ఆ మాటలు తప్పే.. ఎవరూ సమర్థించరన్న రేవంత్ రెడ్డిఒకే కుటుంబంలో భిన్న అభిప్రాయాలు కలిగిన వ్యక్తులు ఉంటారని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఉదయనిది గతంలో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆ వ్యాఖ్యలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా స్పందించారు. 'టైమ్స్ నౌ' ఇంటర్వ్యూలో దీనిపై ప్రశ్నించగా... 'ఆయన వ్యాఖ్యలు ఏమాత్రం సరికాదు. ఆ మాటలు తప్పు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఎవరైనా సమర్థిస్తారా? ఉదయనిధి స్టాలిన్ చేసింది కరెక్ట్ అని చెప్పగలరా?' అని రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు. వివరాలు 2లో

# అంతు చిక్కని సీమ నాడీ :ఏక పక్షం కష్టమేనట

కలియుగ భూ వైకుంఠం తిరుపతి వేంకటాచలం.. అవని కైలాశం శ్రీశైలం .. సీమకే మకుటం వీరబ్రహ్మేంద్ర స్వామి బైరాగి తత్వం.. ఆధ్యాత్మిక చింతనలో ఎంత ఘనమో, శత్రువు పతనం తప్పని పౌరుషాల గడ్డ జీవగడ్డలో ఆధిపత్య సమరం నెలకొంది. విజయమే గానీ.. వీర స్వర్గం ఎరుగుని రాయలసీమ ఎన్నికల కురుక్షేత్రంలో ఇప్పుడు ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న ఏక పక్ష ఆధిపత్యానికి ఈ ఎన్నికల్లో తెర పడుతుందా! లేదా? ఒకరి కంచుకోటలపై మరొకరు దండయాత్ర జరిపితే.. గెలుపు ఎవరిది? మళ్లీ పాత కథే చర్విత చరణమా? కొత్త అధ్యాయం పురుడు పోసుకుంటుందా? ఈ పశ్నలపైనే ఏపీలో చర్చోప చర్చలు జరుగుతున్నాయి.

**విజయవాడ ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాయలసీమలో చిరకాల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ పడినప్పటికీ.. 2004 ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ పునర్జీవం పోసుకుంది. అదీ వైఎస్ రాజశేఖరరెడ్డి సారథ్యంలోనే సాధ్యమైంది. ఇక ఆయన అకాల మరణంతో వైసీపీని రాయలసీమ అక్కున చేర్చుకుంది. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీకి ఉనికి తప్పా .. మనుగడ లేని స్థితిని వచ్చింది. అయితే.. ఈసారి ఎన్నికల రాజకీయ చదరంగంలో పావులు వేగంగా కదులుతున్నాయి. ఇటు రాజు కోటను అటు రాజు%ా% అటు రాజు కోటను ఇటు రాజు ధ్వంసం చేసే వ్యూహాలతో బలగాలను మోహరిస్తున్నారు. పథకాలు రచిస్తున్నారు. అమలుకు అప్పుడే సేనానులను రంగంలోకి దించారు. ఈ కురుక్షేత్రంలో కుటుంబ కుంపటి కూడా తోడు అయ్యింది. దీంతో రాయల సీమలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ అందరినీ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

వైఎస్సార్ సారథ్యంలో..

వైఎస్సార్ జమానాలో రాయలసీమ కాంగ్రెస్ రాజ్యంగా మారిపోయింది. అభివృద్ధిలోనూ పునాదులు పడ్డాయి. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 38 అసెంబ్లీ స్థానాలు దక్కితే .. తెలుగుదేశం పార్టీకి 14 స్థానాలు లభించాయి. కడప, కర్నూలు జిల్లాల్లో కేవలం మూడు సీట్లల్లో తెలుగుదేశం గెలిచింది. ఇక 2009లో కాంగ్రెస్ గాలి తగ్గింది. కానీ, పీఆర్పీ పోటుతో టీడీపీ చాన్సు కోల్పోయింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలం 32 స్థానాలకు పడిపోగా.. టీడీపీ మరో అయిదు స్థానాలను కైవసం చేసుకుని 19 స్థానాలకు చేరుకుంది. పీఆర్పీ మూడు స్థానాల్లో విజయ భావుటా ఎగురవేసింది. పీఆర్పీ బలం, అటు రాష్ట్ర విభజన హెచ్చరికతో వైఎస్ఆర్ నేతృత్వంలోని కాంగ్రెస్ నిలదొక్కుకుంది. దీనికితోడు అంతర్గత కుమ్ములాటలూ టీడీపీని కుంగదీశాయి. ప్రజావ్యతిరేక బలం ఎంతపెరిగినా.. వైఎస్సార్ పాచికలు పనిచేశాయి.

**వైఎస్సార్ మరణంతో..**

వైఎస్సార్ మరణంతో రాయల సీమ తల్లడిల్లింది. ఆయన వారసత్వానికే మొగ్గు చూపింది. రాష్టర విభజనతో కుమిలిపోయింది. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో రగిలిపోయింది. వైఎస్సార్ తనయుడు జగన్‌కు పట్టంకట్టాల సీమ ఓ నిర్ణయానికి వచ్చింది. ఆయన స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపింది. కాంగ్రెస్ పార్టీలో యువతరం నేతలంతా వైసీపీలోకి వచ్చారు. సీనియర్ నాయకులు అంతగా శ్రద్ధ చూపలేదు. 2014 ఎన్నికల్లో వైసీపీకి 29 స్థానాలు, టీడీపీకి 22 స్థానాలు లభించాయి. మరో స్థానం ఇతరులకు దక్కింది. టీడీపీకి మరింత బలం పెరగలేదు. 19 స్థానాల నుంచి 22 స్థానాలకు పెరిగిందంతే.. అంటే ఏపీలోని ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో మాత్రమే టీడీపీకి మద్దతు లభించింది.

**ఓటింగ్‌లో కనిపించని మార్పు..**

రాయలసీమలో వైఎస్సార్ అనుకూల ఓటింగ్‌లో ఏ మార్పు కనపడ లేదు. కానీ, వైసీపీకి అధికార యోగం లభించలేదు. 2019 నాటికి ఏపీలో ప్రభుత్వ వ్యతిరేకత తారాస్థాయికి చేరింది. బీజేపీ ప్రభుత్వం ఏపీకి నమ్మక ద్రోహం చేసిందనే భావన పెరిగిపోయింది. ప్రత్యేక హోదాకు బదులు ప్యాకేజీకి చంద్రబాబు అంగీకరించటంతో %ా% టీడీపీకి ప్రత్యామ్నయంగా వైసీపీకే పట్టం కట్టారు. రాయలసీమలో ఏకంగా 49స్థానాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు గెలిచారు. కడప, కర్నూలు జిల్లాల్లో టీడీపీ తుడుచిపెట్టుకుపోయింది. అనంతపురం జిల్లాలో రెండు, చిత్తూరు జిల్లాలో ఒక స్థానంలో టీడీపీ గెలిచింది.

**ఏకఛత్రాధిపత్యం కష్టమే%ా**

%రాయలసీమ నాలుగు జిల్లాల్లో వైసీపీ ఏకచత్రాధిపత్యం కొనసాగుతుందా? లేదా? అనే అంశాలు ప్రస్తుతం తెరమీదకు వచ్చాయి. కడప, కర్నూలు జిల్లాల్లో ఈ సారి ఆధిపత్యం దెబ్బతింటుందా? పురిటిగడ్డ కడపలోనే వ్యతిరేక పవనాలు వీస్తున్నాయా? లేక ఇవ్వన్నీ పుకార్లా? అనంతపురంలో ఎంత యత్నించినా.. టీడీపీ తన స్థితిని, గతిని మార్చుకోగల సత్తా ప్రదర్శిస్తోంది. ఫ్యాన్ గాలిలోనూ.. వైఎస్సార్ తుపానులోనూ అనంతపురం జిల్లాలో టీడీపీ ప్రతిఘటన కనిపించింది. మరి ఈ ఎన్నికల్లో జనసేన, బీజేపీ జట్టుతో అనంతపురం జిల్లాలో టీడీపీ తన సత్తా చాటుతుందా చూడాలని రాజకీయ విశ్లేషకుల అంచనా వేస్తున్నారు.

**కర్నూలు, చిత్తూరు కాస్త డిఫరెంట్..**

కర్నూలు, చిత్తూరు జిల్లాల్లోనూ ఈ పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం కాని స్థితి. ఒకటి నిజం %ా% రాయలసీమలో కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో అధికార పార్టీ తన సహజ బలంపై నమ్మకం పెట్టుకున్నా.. ప్రతిపక్ష కూటమి ప్రతిఘటనతో రాయలసీమలో ఏం జరుగుతోంది, ఏం జరుగబోతోందో.. రాజకీయ పరిశీలకులు అంచనా వేయలేక పోతున్నారు. కడపలో జగన్ బలాన్ని బలహీన పర్చటానికి టీడీపీ వ్యూహం రచిస్తే.. కుప్పంలో చంద్రబాబును ఓడించటానికి వైసీపీ రంగం సిద్ధం చేసింది. ఇక కడపలో వైఎస్సార్ తనయ షర్మిల, సిట్టింగ్ ఎంపీ అవినాశ్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది. దీంతో కడప రాజకీయాలపై ఏపీ ప్రజల్లో టెన్షన్ రేగుతోంది. ఇక చిత్తూరు జిల్లాలో అటు అధికార పక్షంలోనూ.. ఇటు ప్రతిపక్షంలోనూ నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు ఇరు పక్షాలకు లాభం చేస్తాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోంది... నెమ్మదిగా జైల్లోనే మరణించేలా చేస్తున్నారు: ఆమ్ ఆద్మీ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్

డయాబెటిస్‌తో బాధపడుతున్న కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడానికి జైలు అధికారులు నిరాకరిస్తున్నారన్న సౌరభ్

అవయవాలపై ప్రభావం పడి అనారోగ్య సమస్యలతో నెమ్మదిగా మరణించేలా కుట్ర చేస్తున్నారని ఆరోపణ

కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వకపోవడం వల్ల గుండె, కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని వ్యాఖ్యతర్వాత విడుదల చేసినా ప్రయోజనం ఉండదు... ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుందన్న సౌరబ్ భరద్వాజ్

%తీహార్ జైల్లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌పై కుట్ర జరుగుతోందని... నెమ్మదిగా జైల్లోనే మరణించేలా చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ తీవ్ర విమర్శలు చేశారు. డయాబెటిస్‌తో బాధపడుతున్న కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడానికి జైలు అధికారులు నిరాకరిస్తున్నారని విమర్శించారు. దీంతో ఆయన అవయవాలపై ప్రభావం పడి అనారోగ్య సమస్యలతో నెమ్మదిగా మరణించేలా కుట్ర చేస్తున్నారన్నారు. కేజ్రీవాల్ తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు అనుమతించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది.

ఈ నేపథ్యంలో సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ... కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వకపోవడం వల్ల గుండె, కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. దీనివల్ల రెండు, మూడు నెలల అనంతరం ఆయనను విడుదల చేసినా ఏ ప్రయోజనం ఉండదని... ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టైన కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు లను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు హెచ్చరించారు.



**రైతులను ఇబ్బంది పెట్టొద్దు**

ఆత్మకూర్ (ఎస్): నెమ్మికల్‌లో ధాన్యం పరిశీలిస్తున్న ఆర్డీవో వేణుమాధవరావు

ఆత్మకూర్ (ఎస్), ఏప్రిల్ 20: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు లను ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవరావు హెచ్చరించారు. ఆత్మకూర్(ఎస్), నెమ్మికల్, దాచారం, ఏనుభాముల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పరిశీలించారు. ?ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు తాగునీరు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. అనం తరం ధాన్యం క్రయ విక్రయాల రికార్డులు సరిగా లేకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమశాతం పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాల న్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి మిల్లులకు తరలించాల న్నారు. ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగేశ్వర శర్మ, తహసీల్దార్ వినోద్‌కుమార్, ఏవో దివ్య, ఏఈవోలు శైలజ, శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రకుమార్, సీఈవో లక్ష్మారెడ్డి, ఐకేపీ సీసీ చందు, గౌస్యా, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని శనివారం పరిశీలించారు. 17శాతం వరకు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చునన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వికాస్ పాటిల్, ఏపీఎం మైసయ్య, సీసీ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం: కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ చేసిన లారీలను మిల్లర్లు దిగు మతులను వెంటనే చేయాలని తహసీల్దార్ బ్రహ్మయ్య కోరారు. మం డలంలోని శ్రీవాసవి రైస్ ఇండస్ట్రీస్‌లో ధాన్యం దిగుమతులను పరిశీలి ంచారు. మిల్లులో దిగుమతుల కోసం ఉన్న 18 లారీలను వెంటనే దిగు మతి చేసి లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపాలని మిల్లర్లకు సూచించారు. దిగుమతుల కోసం హమాలీల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. పస్తాల గ్రామంలో ఐకేపీ కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎంగా చెబుతున్నా...

ఉదయనిధి స్టాలిన్ లాంటి వారిని శిక్షించాలి: 'సనాతన' వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి

టైమ్స్ నౌ ఇంటర్వ్యూలో ఉదయనిధి స్టాలిన్ 'సనాతన ధర్మ' వ్యాఖ్యలపై రేవంత్ స్పందన

ఉదయనిధి వ్యాఖ్యలు సరికాదు... ఆ మాటలు తప్పే.. ఎవరూ సమర్థించరన్న రేవంత్ రెడ్డిఒకే కుటుంబలో భిన్న అభిప్రాయాలు కలిగిన వ్యక్తులు ఉంటారని వ్యాఖ్య

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఉదయనిది గతంలో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆ వ్యాఖ్యలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా స్పందించారు. 'టైమ్స్ నౌ' ఇంటర్వ్యూలో దీనిపై ప్రశ్నించగా... 'ఆయన వ్యాఖ్యలు ఏమాత్రం సరికాదు. ఆ మాటలు తప్పు. ఆయన చేసిన వ్యాఖ్యలను ఎవరైనా సమర్థిస్తారా? ఉదయనిధి స్టాలిన్ చేసింది కరెక్ట్ అని చెప్పగలరా?' అని రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు.

ఇలాంటి మాటలు మాట్లాడినప్పుడు వారు బాధ్యత వహించాల్సిందే అన్నారు. 'నేను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని. ఆయన (ఉదయనిధి) లాంటి వారిని శిక్షించాల్సిన అవసరం ఉంది' అని వ్యాఖ్యానించారు.

డీఎంకేతో పొత్తు గురించి రేవంత్ రెడ్డిని ప్రశ్నించగా... ఒకే కుటుంబంలో కూడా భిన్నమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తులు ఉంటారన్నారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అన్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని గత ఏడాది సెప్టెంబర్‌లో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

## హామీలపై నిలదీస్తే రేవంత్ రెడ్డి

# అసహనంతో మాట్లాడుతున్నారు: హరీశ్ రావు

ముఖ్యమంత్రి పదవిలో ఉండి స్థాయికి తగినట్లుగా మాట్లాడటం లేదని విమర్శ

పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని రాహుల్ గాంధీ చెప్పారన్న హరీశ్ రావు

కానీ కాంగ్రెస్ ఇక్కడ తమ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని ఆగ్రహం

హామీలపై నిలదీస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ముఖ్యమంత్రి పదవిలో ఉండి స్థాయికి తగినట్లుగా మాట్లాడటం లేదన్నారు. సింగూరు జలాలు మెదక్‌కు దక్కేలా చేసింది కేసీఆరే అన్నారు. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని రాహుల్ గాంధీ అంటున్నారని.. కానీ తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం తమ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని విమర్శించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకుంటున్నారని... మరి ఒకటో తేదీనే వేతనాలిస్తే గురుకులాల్లో పని చేస్తున్న కంప్యూటర్ టీచర్లకు మూడు నెలలుగా జీతాలు ఎందుకు అందడం లేద్న? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ఆచరణ గడపదాటడం లేదన్నారు. వేతనాలు సరిగా లేక ఐసీటీ కంప్యూటర్ టీచర్లు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారన్నారు.



## హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత సహా నలుగురు

# అభ్యర్థులకు బీ ఫామ్‌లు నిలిపివేసిన బీజేపీ...?

హైదరాబాద్‌లో ప్రచారంలో దూసుకువెళుతున్న మాధవీలత

ఇప్పుడు హఠాత్తుగా బీ ఫామ్ నిలిపివేసిన బీజేపీ!

పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, నల్గొండ నుంచి సైదిరెడ్డిలకు నిలిపివేత

%దీఞ్రీ ర్శీజూం దీ టశీతీఎర్ శీ టశీబతీ ఝఱఅఱఔఱఅఞ్వం

%బీజేపీ నలుగురు అభ్యర్థులకు బీ-ఫామ్‌లు పెండింగ్‌లో పెట్టింది. ఇప్పటికే కిషన్ రెడ్డి, రఘునందన్ రావు, డీకే అరుణ, బూర నర్సయ్యగౌడ్ తదితరులు వివిధ నియోజకవర్గాల నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కానీ నాలుగు నియోజకవర్గాల్లో మాత్రం అభ్యర్థులకు బీ ఫామ్ లు నిలిపివేసింది. ఇందులో హైదరాబాద్ లోక్ సభ అభ్యర్థి మాధవీలత కూడా ఉన్నారు.

హైదరాబాద్ నుంచి మాధవీలత తన గెలుపుపై ధీమాగా ఉన్నారు. ప్రచారంలో దూసుకు వెళుతున్నారు. కానీ ప్రస్తుతం ఆమెకు బీ ఫామ్ నిలిపివేశారు. హైదరాబాద్‌తో పాటు పెద్దపల్లి నుంచి ప్రకటించిన గోమాస శ్రీనివాస్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, నల్గొండ నుంచి సైదిరెడ్డిలకు బీ ఫామ్‌ను నిలిపివేసింది. ఎందుకు పెండింగ్‌లో పెట్టింది అనేది తెలియాల్సి ఉంది.



# బీఆర్ఎస్ అందుకే చిత్తుగా ఓడిపోయింది: ఈటల రాజేందర్

%ప్రధాని మోదీ ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారన్న ఈటల

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలని విమర్శ

రాహుల్ గాంధీ ప్రధాని అవుతారనేది పగటి కలే అన్న ఈటల రాజేందర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన అహంకారంతో సహచర మంత్రులను, నాయకులను, ప్రజలను మరిచిపోయారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయారని మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే నష్టమే తప్ప లాభం లేదన్నారు. బీఆర్ఎస్‌తో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని విమర్శించారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత రైతులను మోసం చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి రుణమాఫీ చేసే దమ్ము లేదని ఎద్దేవా చేశారు. కల్యాణ లక్ష్మి, తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణలో 17 లోక్ సభ సీట్లు కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని... కానీ అది పగటి కలే అవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై పెట్టిన దృష్టి పాలనపై పెట్టడం లేదని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా అడ్డుకున్నది కేసీఆరేనని ఆరోపించారు. యావత్ దేశం 500 ఏళ్లుగా ఎదురు చూసిన అయోధ్య రామాలయాన్ని కేవలం రెండేళ్లలో నిర్మించిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. ప్రపంచ దేశాలలో భారత కీర్తిప్రతిష్టలను పెంచిన వ్యక్తి నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్ అంటే స్కామ్‌లు... బీజేపీ అంటే అభివృద్ధికి బాటలు అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అద్భుత విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## తాటికుంటలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే జరిపిన అంగన్వాడి వర్కర్స్



మల్దకల్, ప్రజాగొంతుక దినపత్రిక (ఏప్రిల్ 20)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ పరిధిలోని తాటికుంట గ్రామంలో గ్రాడ్యూషన్ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులు నేర్చుకున్న ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ కార్యక్రమాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.

గ్రామ స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మినారాయణ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ సూపర్వైజర్ నాగరాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, తల్లిదండ్రుల పట్ల క్రమశిక్షణ, సంప్రదాయాలను తెలిపే సాంస్కృతిక ప్రదర్శనలు ప్రీ స్కూల్ ద్వారా తమ టీచర్స్ చే నేర్చుకున్న ఆటలు, పాటలు, పాఠాలు తమ టీచర్స్, తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడి టీచర్లు చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రీస్కూల్ శిక్షణ సర్టిఫికెట్స్, డ్రెస్ కోడ్ వేషధారణలో ఉన్న చిన్నారులు అందరి దృష్టిని ఆకర్షించింది.సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ... అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తున్నామని, తాటికుంట గ్రామంలో ఎంతోమంది చిన్నారులు అంగన్వాడీ పాఠశాలల్లో చదువుతున్నారని, అంగన్వాడి టీచర్లు ఆయాలు ఎంతో చక్కగా వారికి అప్పజెప్పిన పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారని సూపర్వైజర్ నాగరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, ఆలియాఖాత్, లక్ష్మి, ఆయాలు అఫ్రిన భేగం, అనంతమ్మ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నక్క కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల:

కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గుండవేని చిన్నక్క ఇటీవల మరణించగా శనివారం రోజున సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామానికి వెళ్లి చిన్నక్క కుమారులు గుండవేని రాజలింగం గుండవేని గణేష్ లను పరామర్శించారు జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు కోరుట్లమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం తదితరులు ఉన్నారు.

## నివేదిత వృద్ధాశ్రమంలో అన్న దానం చేసిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణానికిచెందిన తిరుమల లక్ష్మి మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కుటుంబ సమేతంగా రేగుంట లోని నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఈరోజు అన్నదానము చేశారు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానంతో పాటు పళ్ళు స్వీట్లు కూడా పంపిణీ చేశారు అలాగే కోరుట్ల పట్టణంలోని అనాథలకు హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో గంగాధర్ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంగాధర్ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి.

కోరుట్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్




ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల మరియు గ్రామాల వాహన యజమానులకు సకాలంలో వాహన పత్రాలు చేసుకోవాలని కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. కోరుట్ల మరియు మెట్ పల్లి ప్రాంతాలలో స్కూల్ బస్సుల తనిఖీలు శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రవాణా వాహన వాహనాలను ఫిట్నెస్, పర్మిట్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, టాక్స్ మరియు వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు. ముఖ్యంగా స్కూల్ యాజమాన్యాలు స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్కూల్ యాజమాన్యాలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గిరీష్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజా గొంతుక /కేసముద్రం /మహబూబాబాద్/ ఏప్రిల్/20

.చదువుతో సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు... విద్యతోనే సమాజంలో గౌరవం, ముందడుగు సాధ్యం.... శాస్త్రీయ ప్రణాళిక పునశ్చరణతో పరీక్షల్లో విజయం -చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుడాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ మరియు ఎన్ ఎఫ్ హెచ్ సిఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మొదటి విడత లైబ్రరీ పుస్తకాల పంపిణీ ఒక మనిషి సానుకూల ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు, ప్రవర్తనలతో సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని,విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని,విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు.శని వారం నాడు కే సముద్రం మండలం కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్అధ్యక్షతన జరిగిన నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మరియు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెంగళూరుకు చెందిన సురేష్ బిజ్జం ఆర్థిక సహకారంతో మొదటి విడత లైబ్రరీ పుస్తకాలను అందజేసే కార్యక్రమంలో డా :అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ జిల్లాలో ఐఐటి ఫౌండేషన్ కొరకు




విద్యార్థులను ఎనిమిదో తరగతి నుండే సన్నద్ధత చేస్తే బాగుంటుందని, తమ వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న ఎన్ ఎఫ్ హెచ్ ఫౌండేషన్ మోహన్ను డాక్టర్ అశోక్ అభినందించారు. అనంతరం పాలిసెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చీకటి వెంకట రామ నరసయ్య, రాజేంద్ర చారి, బాలశౌరి రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగేందర్ ,బిక్షపతి లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండ్లి సంబరంలో కుటుంబం బీరువాలో డబ్బులు మాయం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామానికి చెందిన రోడ్డుమీద తండా గ్రామ పరిధిలోని ఆంగోతు బుల్లి / భర్త రాంధాన్ వీరికి, కుమారుడు కూతురు, 5 సంవత్సరాల క్రితం కరెంట్ షాక్ తో భర్త మరణించడంతో కుటుంబ బాధ్యత మోస్తు వ్యవసాయం చేసుకుంటూ , కొడుకును చదివిస్తూ కూతురు పెళ్లి చేసి కుటుంబ భారాన్ని తనపై వేసుకుని ఒంటరి పోరాటం తనది , ఇంటి పక్కన మరిది కూతురు పెండ్లి పనులలో అంతా బిజీ బిజీ సాయంత్రం 8 గంటల ప్రాంతంలో అంత భరతులో ఉన్న సమయంలో ఇంట్లోకి ప్రవేశించి గుర్తుతెలవని వ్యక్తి బీరువాతాళాలు పగలగొట్టి, మొక్కలు అమ్మిన డబ్బులు 80000 వేల రూపాయలు దొంగతనం జరిగిందని కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్న పరిస్థితి ఆరుగాలం కష్టపడి భర్తను కోల్పోయి వ్యవసాయం మీద ఆధారపడి మొక్కలు అమ్మిన డబ్బులు అప్పులు తీరుస్తాం అనుకుంటే ఇంతలో ఇలా జరిగిందని బోరుణ విలపిస్తున్న కుటుంబ సభ్యులు దయచేసి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## హాస్యనటుడు రఘు బాబుకు బెయిల్ మంజూరు


ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



రోడ్డు ప్రమాదం కేసులో ప్రముఖ నటుడు రఘు బాబుకు బెయిల్ మంజూరు అయింది.

ఈ నెల 17న నల్గొండ శివారులో రఘుబాబు కారు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు.నల్గొండ టూటౌన్ పోలీసు లు రఘుబాబును నేడు కోర్టులో హాజరుపరిచారు. రఘుబాబు వెంటనే బెయిల్ పై విడుదల అయ్యారు.

## వివాహ రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొన్న నల్గొండ జిల్లా ఎమ్మెల్సి



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా:హాలియా మున్సిపాలిటీ.ఎనిమిదో వార్డు నందు

వార్డు కౌన్సిలర్. దీపావత్ ప్రసాద్ నాయక్ సోదరుడు లాలు నాయక్ - ఇందుమతి వివాహ రిసెప్షన్ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటు.ఒకటో వార్డు కౌన్సిలర్ నల్లమోతు వెంకటయ్య యాదవ్, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, చాపల సైదులు, కొమ్మనబోయిన చంద్రశేఖర్ గౌడ్, మండలి శ్రీనివాస్ యాదవ్, సీకే యూత్ అధ్యక్షులు బండి రమేష్, గోపిశెట్టి సైదులు,జానకి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

విజినరీ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డెబ్బైనల్గవ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగినది. కేక్ కటింగ్ చేసి తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్లు పూర్తి చేసుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ నలభై సంవత్సరాల పాటు సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీలో పనిచేస్తూ పార్టీని అంచెలంచెలుగా అభివృద్ధి పరిచి సమిష్టి రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి హైదరాబాద్ లాంటి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దారని, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి అమరావతి లాంటి రాజధాని కి పునాది వేసిన దార్శికుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఏడుపదుల వయసులో కూడా ఇప్పటికి రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేస్తూ.రాష్ట్ర భవిష్యత్తును కోసమే పని చేసే నాయకుడని ఉన్నారు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నందమూరి సత్యనారాయణ, సాధినేని హనుమంతరావు, మైనేని రవికుమార్,తుళ్లూరు కొండలరావు, పాపినేని వెంకటయ్య, సాధినేని కొండలరావు మండేపూడి గోర్కె, సాధినేని సీతారామకృష్ణ, యనమద్ది ఆదయ్య, రావూరి మంగయ్య, మండేపూడి మోహన్ రావు, పంది వెంకట్రావు, మామిళ్ళ కొండలరావు కంచర్ల చిన్నప్ప, ఆలేటి చంద్రయ్య, తూము పురుషోత్తం రావు, పారుపల్లి అజయ్ గోస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా మచ్చ వివాకర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 20

ప్రజా గొంతుక ప్రతినిధి



బీజేవైయం జిల్లా అధికార ప్రతినిధిగా గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన మచ్చ వివాకర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. మచ్చ వివాకర్ రెడ్డి భువనగిరి కేబిఆర్ కాలేజీ లో బీటెక్ పూర్తిచేశారు. అనంతరం హైదరాబాద్ హైటెక్ సిటీలో సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తున్నాడు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని, ఈ పదవి తనపై బాధ్యతను మరింత పెంచిందని మచ్చ వివాకర్ రెడ్డి అన్నారు.



## తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మువ్వా అరుణ్ కుమార్ హాలియా పట్టణంలో చాలా ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, మంద తిరుపతయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కంచర్ల వెంకన్న ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు తుమురు కోటి వెంకన్న ,సీనియర్ నాయకులు ఉన్నం పెదనారాయణ, కర్ణె రమణారెడ్డి, దుబ్బా రాంబాబు, యల్లయ్య, రావిళ్ళ భాస్కర్, నర్సింహా,పిట్టల రవి, హాలియా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వేముల రామస్వామి ,ముజ్జా రవి,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన.





## ప్రజల కోసం పోరాడేవారు గెలవాలని కోరుకున్న ప్రజలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 20 వలిగొండ ప్రజా గొంతుక.ప్రతినిధి

మీరు గెలవాలని కోరుతూ 10,000 రూపాయల విరాళం ఇచ్చిన సీపీఎం సీనియర్ నాయకుడు

శనివారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ఇంటింటి ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది

ఈ సందర్భంగా ఓటు అభ్యర్థించడానికి ఓ కార్యకర్త ఇంటికి వెళ్లిన సిపిఎం ఎంపీ అభ్యర్థికి సిపిఎం సీనియర్ నాయకుడుగా ఉన్న వరికుప్పల యాదయ్య మీరు గెలవాలని కోరుతూ 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని విరాళంగా ఇచ్చారు ఇంటింటికి తిరిగిన సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ కు ప్రజలు హారతులు ఇచ్చి పూలదండలు తో స్వాగతం తెలియజేశారు ప్రజల కోసం పోరాడే మీలాంటివారు ఈ ఎన్నికల్లో గెలవడం ప్రజలకు ఎంతో అవసరమని ఈసారి మా ఓటు మీకే అంటూ అనేకమంది వారికి హామీని ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంతో గత 35 సంవత్సరాలుగా అనుబంధం ఉందని మొట్టమొదటి ప్రచారం సాయుధ పోరాట చరిత్ర కలిగిన పులిగిల్ల నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు ఈ ఎన్నికల్లో అభ్యర్థులుగా ముందుకు వస్తున్న కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల యొక్క చరిత్ర ఏమిటో ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని,ప్రజల కోసం ఎలాంటి వ్యాపారాలు,వ్యాపకాలు లేకుండా పోరాడుతున్న నాలాంటి వ్యక్తికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు ఈ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కొమ్మిడి లక్ష్మారెడ్డి నాయకత్వం లో గత 35 సంవత్సరాలుగా ప్రజల కోసం అనేక పోరాటాలు నడిపి గ్రామ అభివృద్ధిని చేసి చూపించారన్నారు అమరజీవి వేముల మహేందర్ ప్రజల కోసం జీవితాంతం పోరాడి అమరుడైన ఈ గ్రామం కమ్యూనిస్టులకు ఎప్పుడు అండగా నిలిచిందన్నారు కమ్యూనిస్టులకు ఓటు వేస్తే ప్రజల కోసం పనిచేసే సేవకున్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు ప్రస్తుతం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మిగతా మూడు పార్టీల అభ్యర్థులు ఏనాడు ప్రజల కోసం పోరాడిన చరిత్ర లేదని వాళ్లకున్న వ్యాపారాలను మరింత పెంచుకోవడం తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగదని అందుకే నిజాయితీగా 35 సంవత్సరాలుగా ప్రజా పోరాటాలు చేస్తున్న తనకు అవకాశం కల్పించాలని కోరారు ఈ ప్రాంతానికి సాగునీరు అందించే బునాది గాని కాలువ ప్రారంభించి 20 సంవత్సరాలు గడుస్తున్న గత ఎంపిలుగా గెలిచిన ముగ్గురు బీఆర్ఎస్, కాంగ్రెస్,పాలకుల యొక్క నిర్లక్ష్యం మూలంగా నేటికీ పూర్తి చేయలేకపోయారని విమర్శించారు సిపిఎం కు అవకాశం ఇచ్చి ఈ ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే బునాది గాని కాలువను పూర్తి చేయడమే కాకుండా ఆ కాలువ ద్వారా గోదావరి జలాలను ఈ ప్రాంత రైతాంగానికి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహా నారి ఐలయ్య జగదీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆవనగంటి వెంకటేశం, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటి సభ్యులు గడ్డం వెంకటేష్,సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,స్థానిక పార్టీ నాయకులు దొడ్డి బిక్షపతి,వరికుప్పల యాదయ్య, వడ్డేమాన్ వెంకటయ్య, బుగ్గ ఐలయ్య, వేముల చంద్రయ్య,వరికుప్పల శంకరయ్య,వేముల ఆనంద్, దొడ్డి యాదగిరి, వేముల అమరేందర్, బొడ్డు రాములు,వేముల ముత్తయ్య,వడ్డెమని మధు,వనం యాదయ్య,మారబోయిన ముత్యాలు,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు,వరికుప్పల సతీష్,కొమ్మిడి క్రిష్ణా రెడ్డి, వరికుప్పల శ్రీశైలం,వేముల రాంబాబు,సందేల శ్రీకాంత్, వేముల జ్యోతిబస్,దయ్యాల నర్సింహ,వరికుప్పల యాదమ్మ,వేముల రమణమ్మ,మౌనిక,వడ్డెమని ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం సరంపేట గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల వెంకటేష్ మరియు ఆయన ముఖ్య అనుచరులు సుమారు 90 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి, కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వారిని ఎమ్మెల్యే ఆహ్వానిస్తూ, పార్టీలో సముచిత గౌరవం ఇస్తామన్నారు. ఈ సందర్భంగా వర్కల వెంకటేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పనితీరు నచ్చి కాంగ్రెస్ లో చేరామన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో వార్షికొత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం అంగన్వాడి కేంద్రాలు 1,2,3,4లో వార్షికోత్సవ వేడులు శనివారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ ప్రైమరి స్కూల్ హెచ్ఎం శెట్టిశ్రీనివాస రావుహాజరైనారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులు,గర్భినిబాలింతలు, మరియు తల్లులు కార్యక్రమనికి హాజరుకావడం జరిగినది. చిత్ర పటాలు,కృత్యాల,ద్వార బాల్య సంరక్షణ,విద్య,పోషణ పై పౌష్ఠికాహారంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు మరియు సహాయకురాలు పాల్గొనడం జరిగింది.

# మోడీ తోనే భారత సమగ్రాభివృద్ధి సాధ్యం

ఃబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 20(ప్రజా గొంతుక )

నరేంద్ర మోడీ తోనే భారత ధేశ సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుంది అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి అన్నారు . తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్ ఆద్వర్యంలో మండలంలోని చింతలపల్లి,హచ్చు తండాకు చెందినసుమారు వంద మంది పార్టీ లో చేరారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ల నిర్విరామ కృషి, అంకితభావం,పట్టుదల కారణంగా ధేశం వికసిత్ భారత్ దిశగా గొప్ప ముందడుగు వేసింది అని తెలిపారు. సబ్ కా సాత్ సభ్ కా వికాస్ నినాదం అక్షరాలా ఆచరణలో చూపెడుతున్న మోదీ భారతీయులందరి జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు అని, పదేళ్ల క్రితం వరకు కాంగ్రెస్ పాలనలో సర్వం అవినీతిమయం అన్న అపప్రదను మూటగట్టుకున్న దేశాన్ని నేడు అవినీతి రహితంగా మార్చిన ఘనత నరేంద్ర మోడీ దే అని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమని తెలిపారు. ధేశంలో ఎక్కడ చూసినా మోడీ –బీజేపీ హవా కొనసాగుతోంది అని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధికమెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ కి కానుకగా అందిస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి,రూరల్ మండలం ఇంచార్జీ కర్ర శ్రీనివాస్ రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు రచ్చ కుమార్,కస్తూరి పులేందర్,గట్టు రాంబాబు,పైండ్ల రాజేష్,కొండ యాకన్న,విష్ణు వర్ధన్ చారి, భాస్కర్,రాజకుమార్,శివ,సంతోష్,గణేష్,యాదగిరి,చెన్నారెడ్డి,క్రిష్ణ,నవీన్,కిరణ్,పవన్,రాజు,సుధాకర్,వెంకన్న
రాకేష్,రజినీకాంత్,మహేష్,ప్రవీణ్,వీరేష్,శ్రీధర్,సంతోష్,మహేందర్,బాబురావు,యాకయ్య,తదితరులు పార్టీ లో చేరారు.

## ప్రతి ఒక ఉద్యోగికి తప్పనిసరి విరమణ




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి:

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఉద్యోగ జీవితంలో పదవి విరమణ ఉద్యోగికి తప్పనిసరని ఎం ఈ ఓ రత్నమాల అన్నారు. శనివారం మండలంలోని పనికర ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవి విరమణ పొందిన సత్యనారాయణ ఉపాధ్యాయుడి ని ఉద్దేశించి అన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఉన్నత చదువులు చదివి ఉద్యోగం రాక మెడికల్ రిప్రెజెంట్గ్ పనిచేస్తున్న సమయంలో మా నాన్నగారు అన్నామలై యూనివర్సిటీ లో బీఈడీ అప్లై చేసి నన్ను పరీక్షలు రాయించారని నా ఈ ఉద్యోగానికి మూల కారణం మా తండ్రి గారే ననీ ఉద్యోగంలో చేరినాక నాకు పిఆర్టియు ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి నే ఆదర్శంగా తీసుకుని పనిచేశానని, 24 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితంలో తోటి ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థుల, సహాయ సహకారాలతో సంపూర్ణమైన ఉద్యోగ జీవితం పూర్తిచేసినట్టుగా భావిస్తున్నానని, నా ఈ సర్వీస్ లో ఎవరినైనా ఇబ్బంది పెడితే మన్నించాలని సభాముఖంగా ఆయన అన్నారు ,ఈ కార్యక్రమానికి పి ఆర్ టి యు, రాష్ట్ర ,జిల్లా , మండల నాయకులు , రాష్ట్ర పీఆర్టీయూ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ గఫార్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు రాపోలు యాకయ్య, గురజాల శ్రీధర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ,ప్రతాప్ సింగ్, యాకూబ్ రెడ్డి,లు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా పవిత్రమైనదని మన నుండి అక్షరాలు నేర్చిన వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారి విజయానికి బీజం మన విద్య నేర్పిన విధానమేనని ఈ వృత్తి చాలా పవిత్రమైనదిగా భావిస్తున్నామని వక్తలు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుకన్య, అనిత, శ్రీధర్, శ్రీనివాస్ ,లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలే వారి టార్గెట్....

### డాక్టర్ చిట్టి లేకుండా మందులు..
### మందులకు ఏలాంటి రసీదు ఇవ్వరు..
### ఇంత జరుగుతున్నా పట్టించుకోని అధికారులు....

ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 20 /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( కొత్తగూడెం) ఒళ్ళు ,నొప్పులు, జ్వరము, దగ్గ ,జలుబు, వంటివి వచ్చినప్పుడు ప్రజలు డాక్టర్ వద్దకు వెళ్లకుండా నేరుగా మెడికల్ షాపులకు వెళ్తున్నారు అయితే ఇదే అదనుగా కొందరు మెడికల్ షాప్ లో యజమానులు పేద ప్రజలను టార్గెట్ చేసి రూపాయి విలువ చేసే మందులను పది రూపాయల వరకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా నకిలీ కాలం చెల్లిన మందలను కూడా పేద ప్రజలకు అంటగడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి మరికొందరు మెడికల్ షాపుల యజమానులు పేదల బలహీనతను అడ్డం పెట్టుకొని అడ్డదారిన దోచేస్తున్నారు. మెడికల్ షాపుల వ్యాపారం లాభసాడిగా ఉండటంతో విచ్చలవిడిగా గల్లి గల్లీలలో మెడికల్ షాపులో వెలుస్తున్నాయి ఈ మందులు షాపు లన్నిటిలో కొన్నిషాపులు అనుమతులు సక్రమంగా అనుమతులు లేనట్లు సమాచారం ప్రభుత్వ నిబంధనలు బేకాతర్ చేస్తూ డాక్టర్స్ ప్రెస్క్రిక్షన్ లేకుండా మెడికల్ షాప్ నిర్వాహక్కులే డాక్టర్ అవతారం ఎత్తి మాత్రలు రోగులకు ఇస్తున్నారు రోగం వెంటనే తగ్గడానికి మెడికల్ షాప్ నిర్వాహకులు అధిక డోస్ మందులు ఇస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి వీటిని వేసుకుంటే భవిష్యత్తులో వారి శరీరానికి ఇతర మందులు పనిచేయకుండా పోయే ప్రమాదం ఉందని అయితే పలువురు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వైద్యుడి చిట్టి లేకుండా మందులు విక్రయించకూడదని నిబంధనలు ఉన్నాకానీ చాలామంది మెడికల్ షాప్ ల నిర్వాహకులు ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని డాక్టర్స్ చిట్టి లేకుండా అధిక మొత్తంలో డబ్బులు లాక్కొని మెడిసిన్ విక్రయిస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఈ మందులకు




ఇలాంటి రసీదు ఇవ్వరు ఈ మందులు వికటించి ప్రశ్నించే అవకాశం కొనుగోలు దారులకు ఉండదు ఔషధనియంత్రణ అధికారులు పట్టించుకోకపోవడంతో వీరి దందా మూడు టాబ్లెట్లు 6 ఇంజక్షన్లు ల అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుందని చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ అక్రమ దారులపై పక్కా దాడులు చేస్తే మెడికల్ మాఫియా అరికట్టవచ్చని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై ఔషధ నియంత్రణ అధికారి వివరణ కోరగా జిల్లాలోని ప్రతి మెడికల్ షాపుని రాండమ్ పద్ధతిలో తనిఖీ చేస్తామని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇచ్చిన కాలం చెల్లిన మందులు ప్రజలకు అమ్మిన ఎమ్మార్పీ రేటు కంటే అధిక రేట్లు తో మందులు అమ్మినచో మెడికల్ షాప్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



వలిగొండ ఏప్రిల్ 20 ప్రజా గొంతుక.ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1 లో శనివారం రోజున చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి సూపర్వైజర్ ధనమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత స్కూల్ బుక్స్ గర్భవతులు బాలింతలు, తల్లులు అంగన్వాడీల యొక్క సేవలను వినియోగించుకోవాలని వారు సూచించారు. అదేవిధంగా అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలకు అందించే పౌష్టికాహారంతో పిల్లలకు మంచి పోషకాహారం అంది బలంగా తయారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీలత తల్లులు గర్భిణులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం బాధాకరం

**మోత్కుపల్లి నీ పరామర్శించిన బొడ్డు ప్రవీణ్.**

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటమాదిగల కోసం పోరాడుతున్న మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింలు వెల్నెస్ హాస్పిటల్ వెళ్లి తన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని పరామర్శించిన రాష్ట్ర నాయకులు బొడ్డు ప్రవీణ్ అనంతరం వారు మాట్లాడుతూ, మాదిగలకు ఎంపీ టిక్కెటు ఇవ్వలేదని ఒక్కరోజు దీక్ష చేసిన మాజీ మంత్రికి మాదిగల మద్దతు ఉన్నదని, మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అధిక జనాభా కలిగిన మాదిగలకు సీటు ఇవ్వక పోవడంపై యావత్తు తెలంగాణ ప్రజలు చూస్తున్నారు,ప్రజల ప్రభుత్వం ఎన్నుకున్నది మా మాదిగలు దూరం పెట్టడానికేనా అని అన్నారు ముఖ్యమంత్రి మాదిగల మీద చొరవచూపి మాకు ఒక్క సీట్ అయినా కేటాయించాలి లేనియెడల మాదిగలందరూ ఈ ప్రజల ప్రభుత్వాన్ని గమనిస్తున్నారు ముఖ్యమంత్రి మనసు మార్చుకోకపోతే మాదిగలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెపుతారు అని మాదిగల అందరి తరపున మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు తొందరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు.

## బీసీ బిడ్డ బూర నర్సయ్యగౌడ్ ను గెలిపించుకుందాం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ :

బిజెపి పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు మొగులయ్య ఆద్వర్యంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ బూరనర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి 5వ వార్డ్ 49,53బూతులలో కమలంపువ్వు.గుర్తుకుఓటు వేసి గెలిపించాలని కోరారు.గడప,గడపకు నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వ సంక్షేమపథకాలు అభివృద్ధిని వివరిస్తూ బిసి బిడ్డ బూరనర్సయ్యగౌడ్ పార్లమెంట్లో గెలిస్తే బిసి,ఎస్సీ,ఎస్టీ బడుగుబలహీన వర్గాలవారికి న్యాయం చేయగలరని వైద్య వృత్తిలో అనుభవం మరియు పార్లమెంట్ మెంబర్ గా కొనసాగారు.కాబట్టి మన భువనగిరి పార్లమెంట్ సమస్యలపై పరిష్కారానికి ఎంతో కృషి చేయగలరని మనవి చేస్తూ ప్రజలందరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండూరు దుర్గయ్య,బొల్లమోనిశ్రీశైలం,కందులనరేష్,కొయ్యడశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఈడీ లో మదర్ తెరిసా కాలేజ్ విజయ దంక



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాకతీయ యూనివర్సిటీలో ప్రకటించిన బీఈడీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో మదర్ తెరిసా కళాశాల విజయకేతనం ఎగరవేసింది అత్యధిక మార్కులు సాధించి భద్రాచలం డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది

డివిజన్ ఫస్ట్ బి.భావన 8.18రెండవ స్థానం యు.ఉమశ్రీ 8.15మూడవ స్థానం ఎల్.యమునా నిలిచారు వీరిని కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ , ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## కత్తులతో బెదిరించి బంగారు ఆభరణాల చోరీ

వలిగొండ ఏప్రిల్ 20 ప్రజా గొంతుక.ప్రతినిధి



గుర్తుతెలియని వ్యక్తులు రాడ్లు కత్తులతో బెదిరించి బంగారం దోచుకుని వెళ్లిన ఘటన వలిగొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో భీమిడి మధుసూదన్ రెడ్డి నివాసం ఉంటున్నారు. రాత్రి సమయంలో మధుసూదన్ రెడ్డి భార్య సంధ్య, తల్లి పద్మ ఇరువురు పిల్లలతో ఇంటి పైకప్పు పైన పడుకున్నారు. 19వ తేదీ రాత్రి ఒంటిగంటకు గుర్తు తెలియని దుండగులు రాడ్లు కత్తులతో ఇంటి పైకి వచ్చి వారిని బెదిరించి తమ వద్ద ఉన్న బంగారం ఇవ్వాలని అడగగా తన వద్ద లేదని తెలియజేయడంతో ఇంటికి వచ్చి ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాలోని సామాన్లతో పాటు అందులో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు నాలుగు బంగారు ఉంగరాలు 30 తులాల వెండి కొంత నగదును దోచుకుని వెళ్లిపోయారు భర్త ఇంట్లో లేకపోవడంతో భర్తకి ఫోన్ చేసి సమాచారం అందించింది. నేరస్తులను చూస్తే గుర్తించే గెలవాలని అతని భార్య సంధ్య పేర్కొన్నది. ఫిర్యాదుదారుడు మధుసూదన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ ఏసిపి..వలిగొండ ఎస్సై డి. మహేందర్.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు..

# జనసంద్రం తో కలిసి నీలం మధు నామినేషన్

### - భారీ ర్యాలీ గా కదిలిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 20

మెదక్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పర్యటించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెలిక్యాప్టర్ ద్వారా మెదక్ లోని సీఎస్ఐ గ్రౌండ్స్ కు చేరుకున్న సీఎం మంత్రులు, నాయకులు రిసీవ్ చేసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా మెదక్ జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి పూల బొకేలు అందించి, ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఆయన ప్రచార వాహనంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి రామదాస్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి ప్రసంగించారు.



## ఘనంగా మాజీ సిఎంచంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి హన్నుబాయ్ ఆద్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు కార్యకర్తల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్నుబాయ్ మాట్లాడుతూ పరిపాలనలో సమూలమైన మార్పులు తీసుకొనివచ్చి సైబరాబాద్ అనే పట్టణాన్ని నిర్మించిన నాయకుడు ప్రజల వద్దకుపాలన,జన్మభూమి,శ్రమదానం,చదువువెలుగు,సమభావన సంఘాలను బలోపేతం చేసేన మహానాయకుడు ఐటి ఫలాలను రాష్ట్ర ప్రజలకు అందించి తెలుగువాళ్లను ప్రపంచ దేశాలలో గుర్తింపు తెచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడుది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ పార్టీ కార్యదర్శిసిలువేరునరసింహా,మండలపార్టీ ఉపాధ్యక్షులు నల్లపర్వతాలుయాదవ్,ఎడ్లరాంరెడ్డి,మారగోని అశోక్ గౌడ్,కార్యదర్శి తడక కోటేశ్వర్,పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డిమల్లారెడ్డి,కార్యదర్శి సయ్యద్ వహిదుద్దీన్, నాయకులుముత్యాలపాపిరెడ్డి,వరకాలవెంకటేశం,సుంకరిజంగయ్య గౌడ్,నూనెవెంకటేశం, సిలువేరు రాజు,ఎండి హిమ్రాన్, బొదులగణేష్,దీపక్,గట్టులింగస్వామి,పబ్బతిభూపాల్



తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులలో మానవ విలువలు, నైతికతను పెంచుటకు కృషి చేస్తున్న

# ఉపాధ్యాయురాలు భాగ్య లక్ష్మి నరేందర్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ :

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రతి శనివారం పాఠశాలలో నిర్వహించే వినూత్న కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈరోజు విద్యార్థులకు పని అనుభవం, శ్రమ విలువ, మానసిక, శారీరక అంశాలు మరియు నైతిక విలువల పెంపునకై గడికోట ప్రాథమిక పాఠశాలలో వివిధ రంగాలకు చెందిన వ్యక్తులకు సన్మానం చేయడం జరిగింది. కరోనా సమయం నుండి గ్రామంలో అనేక విధాలుగా సేవలు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది, సెక్రటరీ, పిహెచ్సి డాక్టర్, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, కారో బార్, పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన వారికి జ్యూట్ బ్యాగులు మరియు శాలువాలతో సన్మానించడం జరిగింది. హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులలో శ్రమ విలువ తెలియజెప్పడం, కార్మికులందరినీ గౌరవించే మానసిక దృక్పథం పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ మౌనిక , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ సెక్రెటరీ శేఖర్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పార్లమెంటు ఎలక్షన్లో సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని చింతల నాగరాజు పిలుపు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పరిశ్రమ వాడలో ధర్మో కేబుల్ కంపెనీలో కార్మిక నాయకుడు చింతల నాగరాజు మే 13న జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కంపెనీ యాజమాన్యాలకు మరియు కార్మికులకు నాగరాజు పిలుపునిచ్చారు. దేశంలో రాబోయే ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని నాగరాజు సూచించారు మల్కాజ్ పార్లమెంట్స్ నియోజకవర్గంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో కార్మికుల సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలిస్తే పార్లమెంట్లో కార్మికుల పట్ల మాట్లాడుతుందని అందుకని సునీత మహేందర్ రెడ్డి గెలవాల్సిన అవసరం ఉందని నాగరాజు సూచించారు.

ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ వర్మ మనోహర్ హెగ్డే జిఎం రిషి కుమార్ వైస్ ప్రసిడెంట్ జమీల్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీలో జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం





ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ శాస్త్రినగర్ లోని బూత్ నంబర్ 213 బూత్ అధ్యక్షులు భూసారపు సంపత్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ను అధిక మెజారిటీతో పెద్దపల్లి ఎంపీగా గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను, కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ, రీడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి లో బిజెపి గెలువాలని కోరుతూ.. బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గజభింకర్ పవన్ కుమార్, గుడ్ల వెంకటేష్, బీజేవైఎం కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులు పల్లె తిరుపతి, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు మారవేని రమేష్, కార్యదర్శులు పోచంపల్లి ఈశ్వర్, మహిళా బిజెపి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# తుమ్మలపై దాడి చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య

## -కుట్ర దారులకు కఠిన శిక్షలు విధించాలి
## - మంగీలాల్ చౌవాన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఖమ్మం జిల్లా

ప్రజా గొంతుక :రంగా రెడ్డి బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద దాడి చేసే పన్నాగాన్ని ఖండిస్తున్నామని ఖమ్మం కాంగ్రెస్ యువజన నాయకులు, మంగీలాల్ చౌవాన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు చర్యలు చేయాలనుకోవడం అమానుషం అని తెలిపారు. ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం ప్రకారం.. తుమ్మలపై జరిగిన కుట్టను ఖండిస్తున్నామని, భౌతిక దాడులకు పాల్పడాలనుకోవడం దారుణమని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని శాంతి సామరస్యాలతో ప్రజలు కలిసిమెలిసి ఉండేవారని ఇటువంటి జిల్లాలో కుట్ర దారులు ఎంత పెద్ద వారైనా చర్యలు తీసుకోవాలని, దోషలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను నడిరోడ్డు మీద ఉరితీయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరికీ న్యాయం చేసే మనిషి తుమ్మల అని, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి కాదని అటువంటి వారిపై దాడి చేయాలనుకోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు ప్రాణాలు పోసి న్యాయం చేసే డాక్టర్, పోలీసు అధికారులు ఈ కుట్ర లో పాలుపంచుకోవడం దారుణమని దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా జరిపించాలని ఖమ్మం సి.పి. కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు సూర్య కుమార్, చరణ్, రామ్ రెడ్డి భూక్య నవీన్ పోలూరి రమేష్, జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ, రఘునాధపాలెం మండల నాయకులు రాము నాయక్ కోటేష్ నాయక్ నరసింహ,హరి సింగ్ నాయక్( పంగిడి) దేవ్ సింగ్ నాయక్ రామ్మూర్తి, దిప్లా నాయక్ తుమ్మలపల్లి నరసింహారావు భూక్య సునెస్, చిన్న ( ఎన్వి బంజారా) తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ యువజన నాయకులు చౌహాన్ తెలియజేశారు.యువజన కాంగ్రెస్ నాయకులు మంగీలా చౌహన్ అన్నారు.




## నిడిగొండ శ్రీనివాస్ ను సన్మానించిన జర్నలిస్టులు



ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితమైన నిడిగొండ శ్రీనివాస్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి , బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జంగిలి సాయిబాబా సీనియర్ జర్నలిస్ట్ చింతల మధు కృష్ణ లు శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్, కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమితమవడం సంతోషకరమైన విషయం అని, రానున్న రోజుల్లో మరిన్ని పదవులు రావాలని ఆశిస్తున్నట్టుగా తెలియజేశారు.

# కేంద్రంలో మరో మారు బిజెపి సర్కార్

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్
యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 20 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బోళ్ల ఆధ్వర్యంలో.భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఇంటింటి ప్రచారంను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.యన్.రెడ్డి ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలె చంద్రశేఖర్ ,పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి గౌడ్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే కావున భువనగిరి పార్లమెంట్లో బూర నర్సయ్య గౌడ్ కచ్చితంగా గెలవడం వల్ల భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు, బిజెపి గెలవడం వల్ల కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన ప్రతి పథకం క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్తుందని అన్నారు, ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు ,తెలంగాణ లో టిఆర్ఎస్ పని ఐపోయింది, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని అన్నారు ఈ రెండు పార్టీలు అమలుకాని హామీలతో , తెలంగాణ ప్రజలను ఆకర్షించడానికి ఉచిత పథకాలకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా ఇవ్వాల్సిన విద్య వైద్యం మౌలిక సదుపాయాలను ప్రజల నుండి దూరం చేస్తున్నారని అన్నారు .టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయడం వృధా అని అన్నారు ,ప్రజలు బీజేపీ కి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య, కణతాల అశోక్ రెడ్డి ,జిల్లా కార్య వర్గ సభ్యులు భచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు మారోజు అనిల్ కుమార్ ,లోడే లింగస్వామి , మండల కమిటీ సభ్యులు డోగిపర్తి సంతోష్, దయ్యాల వెంకటేశం, అప్పిశెట్టి సంతోష్,మైసొల్ల మచ్చ గిరి, మందుల నాగరాజు,మండల సోషల్ మీడియా కన్వీనర్ రాస శ్రీశైలం,మోర్చా అధ్యక్షులు కొత్త రామచంద్రం వెలిమినేటి వెంకటేశం బీజేవైఎం జిల్లా నాయకులు రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్,దంతూరి అరుణ్,బూత్ అద్యక్షులు ఏళ్ళంకి మురళి, ఎర్రబోలు జంగయ్య, పాతకోట నరేష్, పుండరీకం కట్ట బిక్షం శ్రీనివాస్ చారి, మేసోల్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర మంత్రిని కలిసిన భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఏప్రిల్ 20

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో ముత్తంగి రింగురోడ్డు వద్ద భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి కేంద్ర కెమికల్ మరియు ఫర్టిలైజర్స్ మంత్రి భగవంతు క్యూబా మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో పూల బుకే తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సంగారెడ్డి జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గంలు గెలిపించాలని కోరుతూ ఆమని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ అంజిరెడ్డి మరియు బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, సాయి కృష్ణ, మల్లేష్, వీరేష్ చందు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు జనగామ మండలం ఎర్రగొల్లపహడ్ పెద్దతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెనవత్ చందర్ కుమార్తె సంధ్య పెళ్లి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనగామ మండల అధ్యక్షులు నర్సి రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం ఎన్.ఎస్. యు.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ ఆర్థిక సహాయం అందించారు.పార్టీ కోసం చాలా కాలం నుంచి కష్టపడుతున్న వ్యక్తికి చేదోడు వాదోడుగా ఉండడం సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి వ్యక్తికి అండగా ఉండడం మా బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద తండా అధ్యక్షుడు తేజవత్ లక్ష్మా,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్,ఎన్.ఎస్యు.ఐ జనగామ టౌన్ అధ్యక్షుడు కార్తీక్,లింగాల గణపూర్ అధ్యక్షుడు ధీరజ్,వార్డ్ అధ్యక్షుడు శ్రీకాంత్, గ్రామశాఖ నాయకులు ప్రదీప్ నాయక్,రవీందర్,భూక్య పొన్యా, కృష్ణ కుమార్,నర్సింహ,నోమ్య,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిభిరాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం...

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు ఆసక్తి గలవారు ఏప్రిల్ 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర క్రీడ ప్రాధికారసంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుంచి మే 31 వరకు 14 సంవత్సరాల లోపు బాల, బాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు.వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తమ ప్రతిభకు సంబంధించిన ధ్రువ పత్రాలను జత చేస్తూ ఏదైనా ఒక క్రీడలో మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు ఏప్రిల్ 25 లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్థు రూమ్ నెంబర్ 225 నందు గల జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెంబర్ 9440167222 నందు సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఓ వయసుపోరగా యూట్యూబ్ పాట విడుదల




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

దివంగత అభ్యుదయ రచయిత జి.వై.గిరి రచించిన ఓ వయసు పోరగా యూట్యూబ్ పాట కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ)లో శనివారం విడుదల చేశారు.అసమానతలపై గత నాలుగు దశాబ్దాల క్రితం జి.వై.గిరి రాసిన ఈ గీతం వీడియో చిత్రీకరించారు.పాటను గానం చేసిన జి.వై.గిరి తనయుడు జి.కృష్ణ ప్రధాన పాత్ర పోషించారు.తొలిసారిగా కవి,గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి,అయిలా సామనర్సింహచారి గోసి గొంగళి వేసి సహాయ పాత్రదారులుగా పాటకు అనుగుణంగా చక్కని అభినయం చేశారు.ఈ సందర్భంగా పాట నిర్మాణకులు జి.కృష్ణ మాట్లాడుతూ జనగామ కేంద్రంగా సిసిసి జనగామ యూట్యూబ్ ఛానెల్ ను ఆరోగ్యం,జానపద కళలు,సాంస్కృతి సాంప్రదాయలపై పలు కార్యక్రమాలు చిత్రీకరించి యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి తెలియజేస్తామని అన్నారు.సబ్స్క్రైబ్ చేసుకుని పాటను ప్రజలు వీక్షించాలని,నాడు ఉర్రూతలూగించిన ఓ వయసు పోరగా అనే పాట నేడు కూడా అదే రకంగా ఈ పాటను సైతం ఆదరిస్తారనే ఆశాభావాన్ని జి కృష్ణ వ్యక్తం చేశారు.ఈ పాటకు సాంకేతిక నిపుణులు రచన జి.వై.గిరి, సమర్పకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,రేణుకుంట్ల మురళి,మ్యూజిక్, డైరెక్షన్ చిలుమోజు సాయికిరణ్, డిఓపి నేనావత్ దశరథ నాయక్ లక్ష్మీ ప్రసన్న డిజిటల్ స్టూడియో, ఎడిటింగ్ ప్రవీణ్ బుజ్జి, నటులు రేణుకుంట్ల మురళీ,లగిశెట్టి ప్రభాకర్,డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,రెడ్డి రత్నాకర్ రెడ్డి, సంగోజు సాయికుమార్,కొట్టే శ్రీలత శ్రీనివాస్ నటించారు.

## పట్టుబడిన 5 వాహనాలు ఏప్రిల్ 25న వేలం...

- ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

వివిధ కేసులలో పట్టుబడిన 5 వాహనాలను ఏప్రిల్ 25న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలలో హోండా షైన్, బజాజ్ పల్సర్, హీరో గ్లామర్, హోండా సిబి ట్విస్టర్ వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో, టివిఎస్ స్టార్ సిటీ వాహనం స్క్రాప్ కండిషన్ లో ఉన్నట్లు, ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## తుమ్మలగారి పైన జరిగిన దాడి కుట్రను ఖండిస్తున్నా -తోటమళ్ళ

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



తుమ్మల తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడిన మహా నాయకుడు అలాంటి అభివృద్ధి ప్రదాత పై దాడి కి ప్రయత్నం చేయడం హేయానీయమైన చర్య అని అన్నారు.ఈ సందర్భంగా అట్టి దాడి కుట్ర ను ఖండిస్తున్నాం , తుమ్మల పై దాడికి ప్రయత్నం చేసిన వారు ఎంతటి వారయినా చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వలిగొండ వాసి మోటె శ్రీనివాస్ కి స్టేట్ 5వ ర్యాంక్.

వలిగొండ ఏప్రిల్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి:



వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మోటే రాములు సుగుణమ్మ ల చిన్న కుమారుడు మోటే శ్రీనివాస్ శుక్రవారం ప్రకటించినప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో స్టేట్ 5వ ర్యాంక్ సాధించారు. ర్యాంకు సాధించిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరచడంలో తన తల్లిదండ్రుల సహకారంతోపాటు తన సోదరుడు మోటే బాలరాజు( ఏడి)సహకారం ఎంతో ఉందని ఆయన అన్నారు.రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంకు సాధించిన తన మిత్రునికి తన బాల్యమిత్రులు మారగోని విష్ణు గౌడ్, జేరిపోతుల సురేష్, గోళ్ల కిరణ్, ఎమ్మె వెంకటేష్ , దొంతిక మహేష్ , మైసొల్ల మచ్చ గిరి, మారగోని ఉపేందర్ , పూజారి అశోక్, ప్రముఖ గాయని యాట సంధ్య, నిమ్మల గీత, దుబ్బ నవీన్ , తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు సతీమని అకాల మరణం

ప్రజా గొంతుక న్యూస్
బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బంధం శ్రీనివాస్ సతీమణి అకాల మరణం చెందగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర మాజి విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు.

# మ్రోగిన ఎన్నికల నగారా

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి




మోగింది ఎన్నికల శంఖారావం
ఎన్నికలకు సిద్ధమైరి అభ్యర్థులు
అర్థ బలం అంగ బలంతో ఎన్నికకు
దండిగ డబ్బును ఖర్చు చేయుటకు
రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేరి
ఆరు నూరైనా గెలవాలని తపనతో
ఎన్నికల సమరానికి సంసిద్ధులైరి
కోట్ల రూపాయలను వెదజల్లుతారు
ఐదేళ్లపాటు అధికారం పొందుటకు
అమాయకులు అనుకుంటే పొరపాటే
దోపిడీకి ఎన్నికలే రాజమార్గమా
బడా వ్యాపారులు,దోపిడి దారులు
ఎన్నికలను వ్యాపారంగా మార్చేరి
కోట్లు పెట్టి వేల కోట్ల సంపాదన
కోసం
ఎన్నికల బరిలో అభ్యర్థులుగా
నిలిచిరి
హొరాహొరీగా సాగుతున్న
ప్రచారాలు
మ్రోగిన ఎన్నికల కురుక్షేత్రంలో
పార్లమెంటులో పాలన ఎవరిదో
ఢిల్లీ పీఠం దక్కేది ఎవరికో
ఎన్నికలు జరిగితే తేలిపోతుందిలే
ప్రజా తీర్పు ఎవరిని వరించునునో
పార్లమెంటు సెగ్మెంట్లో
విజయతలెవరో
అంతిమంగా గెలిచిన విజేతలే
దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేది
పెట్టుబడిదారీ నాయకులొద్దు
ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడితే
ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తే
రాజకీయాన్ని వ్యాపారంగా
మార్చకుంటే
ప్రజలకు సంక్షేమ
ఫలాలు అందుతే చాలు
ఓ ఓటర్ దేవుళ్ళారా మారండి
ఓటును మీ బ్రహ్మాస్త్రంలా మార్చండి
ఓటును నోటుకు అమ్ముకోకండి
ప్రశ్నించే తత్వాన్ని వదులుకోకండి
ఎదిరించే హక్కును కోల్పోకండి
స్వేచ్ఛాయుతంగా ఓటేయండి
మద్యం, డబ్బుకు లొంగకండి
స్వేచ్ఛగా దేశం కోసం ఓటేయండి
మేల్కొండి మేల్కొండి ఓటర్లారా
ఎన్నుకుందాం మన ప్రతినిధులను
దేశానికి అండగా నిలుద్దాం....

## భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా మోర్చా(బిజెవైయం) జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవెంకట నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ కి సంబంధించిన కార్యకర్తలు పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి హాజరై వారిని బీజేపీ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు.పొన్నగంటి చిరంజీవి బీజేపీ పార్టీలో చేరడం తో పాటు వారి ఆద్వర్యంలో బి.పవన్, అభిలాష్,ఈ సాయి,రాజు,టిఅనిల్, నిక్కిచింటు,పీటర్,యాకస్వామీ, ధనరాజ్,బషీర్,విగ్నేష్,అజిత్ సింగ్, ఫ్రెడ్,వినయ్,శివ,నాని,ఎం.పవన్, కిట్టు,అభి,పౌల్,దివాకర్,మహేందర్,తరుణ్,బచ్చు సింగ్,అజిత్ సింగ్, హరి సింగ్, పరశురాం తదితరులు బీజేపీ పార్టీలో చేరారు.

## పార్లమెంట్ స్థానానికి 3వ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు...

ప్రజా గొంతుక పెద్దపల్లి :



02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మూడవ రోజు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థులుగా గవ్వల శ్రీకాంత్, లింగాల లచ్చయ్య , మేకల అక్షయ్ కుమార్, జాడి ప్రేమ్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్కూరి సందీప్ , పిపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమొక్రటిక్) పార్టీ అభ్యర్థిగా మోతే నరేష్ తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మూడు రోజులు కలుపుకొని పద మూడు మంది అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు పాల్గొన్న గోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.

మండలంలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి శనివారం గ్రామంలో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ యువకులు గోపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఆవుల కుమార్ మనోహర్ రెడ్డి ఆరోజు నారాయణ శంకర్ కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

## - రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు.

పెద్దపల్లి జిల్లా పరిధిలో ఉన్న 3 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 325 బ్యాలెట్ యూనిట్లు, 325 కంట్రోల్ యూనిట్లు, 364 వివిప్యాట్లు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిటిఎస్, ఎన్టిపిసి లో స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు.

మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు జెఎన్టియు కళాశాలలో, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 362 బ్యాలెట్ యూనిట్లు, 362 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు పెద్దపల్లి



లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్ర పర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్యువల్ డే సెలబ్రేషన్ లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్ లో ఉన్న ఎస్ఎం రెడ్డి గార్డెన్ లో ట్రినిటీ యాజమాన్యం ఏర్పాటు చేసినటువంటీ అన్యువల్ డే సెలబ్రేషన్ లో ముఖ్య అతిదులుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అదేవిధంగా రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం పాల్గొన్నారు వారు మాట్లాడుతూ విద్య యొక్క విలువలు తెలుపుతు ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని చేదించాలని అన్నారు.చదువు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి దదోహదపడుతుందని అన్నారు.తల్లిదండ్రులను, విద్యార్థులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఏడవ వార్డ్ కౌన్సిలర్ కాసర్ల మంజులశ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జినిమంజుల మాట్లాడుతూ 20,22 వ సంవత్సములో తీసుకునే గ్రాడియేషన్ గౌరవాన్ని ట్రినిటీ విద్యార్థులు యుకేజి పూర్తి అవ్వగానే పొందుతున్నారని అన్నారు.ఇదెస్ఫూర్తితో విద్యార్దిని విద్యార్థులు అందరు డాక్టరెట్లు పొందాలని అన్నారు.కార్యక్రమంలో ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు పాఠశాల సమన్వయకర్తలు బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థుల యొక్క తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ఓదెల తహాశీల్దార్ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం...

ప్రజా గొంతుక ఓదెల :

ఓటరు విద్య 'బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎక్కువ భాగస్వామ్యం' సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రామ్( స్వీప్ ), ఇది ఓటరు విద్య, భారతదేశంలో ఓటరు అవగాహనను వ్యాప్తి చేయడం మరియు ఓటరు అక్షరాస్యతను ప్రోత్సహించడం కోసం భారత ఎన్నికల సంఘం యొక్క ప్రధాన కార్యక్రమం. 2009 నుండి, మేము భారతదేశంలోని ఓటర్లను సిద్ధం చేయడానికి మరియు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని వారికి అందించడానికి కృషి చేస్తున్నాము. స్వీప్ యొక్క ప్రాథమిక లక్ష్యం భారతదేశంలో నిజమైన భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని నిర్మించడం, అర్హులైన పౌరులందరినీ ఓటు వేయమని ప్రోత్సహించడం మరియు ఎన్నికల సమయంలో సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం కార్యక్రమం ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం ఓదెల తహాశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ అవగాహణ ర్యాలీ గా తరలివెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ యాకన్నా,ఎం. పి. డి. ఓ తిరుపతి,మండల వైద్య అధికారి సహాబాజ్ ఖాన్, గిర్ధావార్లు రాజేందర్, నర్సింగం, రెవిన్యూ స్టాఫ్ రాం మూర్తి, కిరణ్, మౌనిక, రజిత,కృష్ణ, బాపు, రాజం,హైదర్ మరియు బి. ఎల్. ఓ. లు మండల పరిషత్ సిబ్బంది, వైద్య సిబ్బంది, రేషన్ డీలర్స్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.






## మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ


# శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### సఖి కేంద్రం సేవలను మహిళలు అందరు ఉపయోగించుకోవాలి

### సఖి వన్ స్టాప్ కేంద్రం కేస్ వర్కర్ హరిత

ప్రజా గొంతుక /శాయంపేట 20/04/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం,శాయంపేటలో,అవగాన సదస్సులో పాల్గొని సఖి సెంటర్ గురించి వివరిస్తూ చెప్పడం జరిగింది,సఖి వన్ స్టాప్ కేంద్రం హన్మకొండ నందు మహిళ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సఖి వన్ స్టాఫ్ కేంద్రం 'సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ'వారి ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహించబడుతున్నదని హరిత,వినీల,తెలియజేసారు ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ చిన్నపిల్లలు లైంగిక వేధింపులకు గురి కావడం జరుగుతుందని వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టం తీసుకురావడం అయినదని వివరించడం జరిగింది అలాగే మహిళల కోసం గృహహింస చట్టం గురించి తెలియజేయడం జరిగింది విడిపోయే భార్యాభర్తలను కౌన్సిలింగ్ ద్వారా ఒకటిగా కలపడం చేస్తున్నదని,వరకట్న వేధింపులు,లైంగిక వేధింపులు,ఆడపిల్ల వద్దని అకారణంగా గర్భవిచ్ఛితి చేపించాలని వేధింపులకు గురి అయ్యే మహిళలకు,బాలికలకు రక్షణ కల్పించడం కోసం సఖి వన్ స్టాఫ్ కేంద్రం కృషి చేస్తున్నదని,



సమస్యలపై సహాయం కోసం సఖికేంద్రంకు వచ్చిన మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్ ఇవ్వబడును,న్యాయ సహాయం,పోలీస్ సహాయం,వైద్య సహాయం, తాత్కాలిక వసతి వంటివి సఖి కేంద్రం ద్వారా అందించ బడుతున్నదని తెలియచేశారు.ఇట్టి అవకాశాన్ని సమస్యలు గల మహిళలు,బాలికలు ఉపయోగించుకోవాలని, అందుకోసం ఫోన్ నెంబర్స్ 0870-2452112 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేయగలరని మహిళలకు సూచించారు శాయంపేట మండలం గ్రామంలో ఈ సమావేశంలో సఖి వన్ స్టాఫ్ కేంద్రం వర్కర్ హరిత,వినీల , వి.ఓ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపై దాడి చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య

-కుట్ర దారులకు కఠిన శిక్షలు విధించాలి

-రాం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,చల్ల నరసింహారావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జగన్మోహన్

మంగీలాల్ చౌవాన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు

ప్రజ గొంతుక :తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద దాడి చేసే పన్నాగాన్ని ఖండిస్తున్నామని ఖమ్మం కాంగ్రెస్ యువజన నాయకులు, మంగీలాల్ చౌవాన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు చర్యలు చేయాలనుకోవడం అమానుషం అని తెలిపారు. ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం ప్రకారం.. తుమ్మలపై జరిగిన కుట్టను ఖండిస్తున్నామని, భౌతిక దాడులకు పాల్పడాలనుకోవడం దారుణమని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని శాంతి సామరస్యాలతో ప్రజలు కలిసిమెలిసి ఉండేవారని ఇటువంటి జిల్లాలో కుట్ర దారులు ఎంత పెద్ద వారైనా చర్యలు తీసుకోవాలని, దోషలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను నడిరోడ్డు మీద ఉరితీయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరికీ న్యాయం చేసే మనిషి తుమ్మల అని, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి కాదని అటువంటి వారిపై దాడి చేయాలనుకోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు ప్రాణాలు పోసి న్యాయం చేసే డాక్టర్, పోలీసు అధికారులు ఈ కుట్ర లో పాలుపంచుకోవడం దారుణమని దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా జరిపించాలని ఖమ్మం సి.పి. కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు సూర్య కుమార్, చరణ్, రామ్ రెడ్డి భూక్య నవీన్ పోలూరి రమేష్, జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ, రఘునాధపాలెం మండల నాయకులు రాము నాయక్ కోటేష్ నాయక్ నరసింహ,హరి సింగ్ నాయక్( పంగిడి) దేవ్ సింగ్ నాయక్ రామ్మూర్తి, దిప్లా నాయక్ తుమ్మలపల్లి నరసింహారావు భూక్య సునెస్, చిన్న ( ఎన్వి బంజారా) తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ యువజన నాయకులు చౌహాన్







తెలియజేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,చల్ల నరసింహారావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జగన్మోహన్ యువజన కాంగ్రెస్ నాయకులు మంగీలా చౌహన్ అన్నారు.

# కౌలు రైతుకు గుండె కోత...



– నేల రాలిన మామిడి కాయలు

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండల కేంద్రంలో శుక్రవారం అకాల వర్షాల కారణంగా గ్రామంలో ఈదురుగాలులు విపరీత%శీ%గ పెట్టడంతో హరిపురానికి వెళ్లే రహ దారిలో ఉన్న అప్పని కుమార స్వామి యొక్క 7 ఎకరాల మామిడి తోట లో విపరీతంగా గాలులు పెట్టడంతో చేతికి అందే మామిడి కాయలు నేల పాలు అయ్యాయి మామిడి తోట కౌలు పట్టిన కౌలు రైతు మంద కుమారస్వామి శనివారం ఉదయం సమయంలో మామిడి తోటకు వెళ్లి చూసేసరికి ఈదురు గాలులకు మామిడికాయలు మామిడి పిందెలు నేల పాలు కావడంతో అపర నష్టం జరగడంతో కౌలు రైతుకు గుండె కోత మిగిలిందని జీవనోపాధి కోసం 7 ఎకరాల మామిడి తోటలు కౌలు పట్టినామని కౌలు డబ్బులు పోంగా మిగిలిన వాడితో జీవనోపాధి గడిపేవారమని ఇలా నష్టం జరగడంతో కవులు డబ్బులే కట్టే పరిస్థితి లేదని అదేవిధంగా ప్రభుత్వం జరిగిన నష్టపరిహారాన్ని గుర్తించి ఆదుకోవాలని కౌలు రైతు మంద కుమారస్వామి తన ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం

# సమిష్టిగా పని చేయండి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి




కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల ఏప్రిల్ 20

( ప్రజా గొంతుక ప్రతినిధి బివి.పార్థు)

ఢిల్లీ రాజకీయాలకు దిశా దశ నిర్దేశం ఇచ్చే స్థాయిలో పేరు ఉన్న కల్వకుర్తి నియోజవర్గం నుంచి నాగర్ కర్నూల్ నియోజకవర్గం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్న మల్లు రవికి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీని తేవడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మాడ్గుల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల సమావేశం జరగగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి లు పాల్గొని కార్యకర్తలకు నాయకులకు ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎంపీ అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు దేశవ్యాప్తంగా గత 10 ఏళ్లలో బిజెపి వారు బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిగిపోయారని, అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీల లో భాగంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, రాష్ట్ర పొల్యూషన్ శాఖ డైరెక్టర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సీనియర్ నాయకులు సూదిని రామ్ రెడ్డి, జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ గౌరవం పద్మా రెడ్డి, సూదిని కొండల్ రెడ్డి, సూదిని శ్రీనివాస్ రెడ్డి, పగడాల కొండయ్య, గొర్రె రవీందర్ రెడ్డి, అవురుపల్లి నారాయణ గౌడ్,గౌనియాదయ్యగౌడు,బాలగోనివెంకటయ్య,హరి మోహన్, రమేష్,నల్లవారిపల్లి వెంకటయ్య, వెంకట్ రెడ్డి, జయమ్మ రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు కార్యకర్తలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు

# గోశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించండి



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

శనివారం రోజున సుల్తానాబాద్ వాస్తవ్యులు మెంగని రాధ–

చంద్రశేఖర్ ల మనవరాలు నిత్యశ్రీ అన్నప్రాసన, మనవడు గోపికృష్ణ పుట్టినరోజు సందర్భంగా గోశాలలో గోవులకు పండ్లు,దాన అందజేశారు.

మా మనవరాలు నిత్యశ్రీ అన్నప్రాసన కార్యక్రమం మా మనవడు గోపికృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోకుండా వృధా ఖర్చులు చేయకుండా దేవతలు కొలువై ఉన్న గోవులకు ,అరటి పండ్లు, 50 కిలోల తౌడు అందజేశామని ఈ సందర్భంగా దాత అన్నారు. గోవుల మేత కోసం ఒక ట్రాక్టర్ వరిగడ్డి అందజేస్తానని తెలియజేశారు . గోశాలలో గోవులు ఎండలో ఎండుతూ వానలో తడుస్తున్నాయి వాటికి కనీస వసతులు లేవు కావున నిర్వాహకులు షెడ్డు లాంటిది ఏదైనా చేయదలుచుకుంటే అట్టి నిర్మాణానికి నా వంతుగా ధన రూపేన ,సేవ చేయడంలో కూడా నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. నిర్వాహకులు శ్రద్ధ తీసుకొని మంచి సేవ సేవ చేస్తున్నారని, వారికి నిజంగా పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు కలుగజేయాలని కోరుతూ, సుల్తానాబాద్ గ్రామం నియోజకవర్గ ఎవరైనా ఈ గోశాల అభివృద్ధికి, నిర్వహణకు వస్తురూపేణ ,ధన రూపేన ఎవరికి తోచిన పద్ధతిలో వారు సహకరించగలరని కోరారు. ఈ సందర్భంగా దాతకు గోశాల ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మర్రిగూడ లో బిఆర్ఎస్ కు బిగ్ షాక్



కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మండల కార్యదర్శి అయితగోని వెంకటయ్య గౌడ్

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, లెంకలపల్లి మాజీ ఎంపిటిసి వెంకటయ్య గౌడ్ మర్రిగూడ మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వర్గానికి చెందిన దాదాపు 200 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని, రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న నాగార్జున సాగర్ నియోజక వర్గం రిపోర్టర్ షేక్ షాకీర్

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం/ హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో నాగార్జున సాగర్ నియోజక వర్గం రిపోర్టర్, షేక్ షాకీర్, పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో షేక్ ఆర్మాన్ మాలిక్ , షేక్ సన,మరియు సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను మరియు చేగొండి రవి యాదవ్ , కేతపల్లి మురళి కేతపల్లి కాశి ఎడవల్లి సంతోష్ నల్లగంతుల నాగరాజు, భీష్మ ,తదితరులు పాల్గొన్నారు.




# ఈ. వి. ఎం లను వనపర్తి రిటర్నింగ్ అధికారి నాగేష్ కు అప్పగిస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్



నందలాల్ పవర్ ప్రజా గొంతుకు వనపర్తి జిల్లావనపర్తి జిల్లా

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాండమై జేషన్ అనంతరం ఈ. వి. ఎం లను వనపర్తి రిటర్నింగ్ అధికారి నాగేష్ కు అప్పగిస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ తెలిపారు

శనివారం ఉదయం ఆర్డిఓ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గోదాం నుండి ప్రజా ప్రతినిధుల సమీక్షలో క్లోజ్ కంటైనర్ లో పోలీస్ భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ కు తరలించారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు బ్యాలెట్ యూనిట్స్ కంట్రోల్ యూనిట్స్. వివి ప్యాట్స్ లను పోలీస్ బందోబస్తు నడుమ చిట్యాల లోని తరలిస్తున్నట్లు తెలిపారు. చిత్రంలో వనపర్తి జిల్లా సహాయక రిటర్నింగ్ అధికారి ఎం నాగేష్. వనపర్తి స్థానిక తహసిల్దార్ యాదగిరి. వనపర్తి జిల్లా ఎన్నికల సి సెక్షన్ తాసిల్దార్ రమేష్ రెడ్డి. భాజపా రాజు ప్రవీణ్. కుమారస్వామి. సిపిఎం పరమేశ్వర ఆచారి. కాంగ్రెస్ వేనా చారి. బిఎస్పి భరత్. తెదేపా శేఖర్. ఎంఐఎం రహీం సమీక్షలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే గండ్ర సత్తన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన పత్తిపాక గ్రామ గౌడ కులస్తులు



ప్రజా గొంతుక శాయంపేట: 20/04/24

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన సభ్యులు

ఇక అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని గౌడ సంఘం మూకుమ్మడిగా నిర్ణయించుకుని

తమ భవిష్యత్తు కాంగ్రెస్ తోనే బాగుపడుతుందని మన ప్రియతమ నాయకుడు భూపాలపల్లీ శాసనసభసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు ఈకార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, గ్రామ అధ్యక్షుడు వైద్యుల వెంకటరాజిరెడ్డి, మండలసీనియర్ నాయకులు చిట్టిరెడ్డి జంగారెడ్డి,వలి హైదర్ వారి ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల బాలకిషన్, కూనూరు రాజయ్య మరియు సభ్యులు వీరగాని ప్రకాష్, వీర గాని రంజిత్, కూనూరు బక్కయ్య, బొల్లెపల్లి పోశాలు, తడుక కరుణాకర్, బొల్లె పెల్లి స్కైలాబ్, బత్తిని కుమారస్వామి, రావుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం రేసులో RRR

**నామినేషన్ కు సిద్ధమవుతున్న ఆ నేత..**
**పత్రాలను తయారు చేస్తున్న సీనియర్ అడ్వకేట్..**
**ఈ రోజు సాయంత్రం ఖమ్మంకు వస్తున్నట్లు ప్రచారం**
**ప్రసాద్ రెడ్డి కే టిక్కెట్ అంటున్న పార్టీ శ్రేణులు**
**-రసవత్తరంగా మారిన ఖమ్మం కాంగ్రెస్ సీటు**

ప్రజా గొంతుక ఏప్రిల్ 20 :తెలంగాణ బ్యూరో

పార్లమెంట్ సీటు ఆయనకేనా..? ఎంపిక దాదాపు పూర్తి అయినట్లేనా..? నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నాడా..? సీనియర్ అడ్వకేట్ ఆ నేత నామినేషన్ పత్రాలను సిద్ధం చేస్తున్నాడా..? అందుకోసమే అభ్యర్థి ఇంట్లో మకాం వేశాడా%%? ఆయన ఈ రోజు సాయంత్రం ఖమ్మంకు వస్తున్నట్లు జరిగే ప్రచారం నిజమేనా..? ఇంతకు ఆయనేవ్వరు..? ఆయనను నడిపించే నాయకుడేవరు..? ఆయనకు మంత్రుల మద్దతు ఉంటుందా..? ఖమ్మం పార్లమెంట్ కు బరిలో నిలిచే కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు..? వాచ్ దిస్ స్టోరీ..ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేయడం కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారింది.. కచ్చితంగా గెలిచే సీటు కావడంతో పదుల సంఖ్యలో ఆశావాహులు పోటీ పడుతున్నారు. మంత్రుల కుటుంబాల నుంచి పోటీ పడుతుండగా, బీసీ నినాదంతో కొందరు, సీనియర్ నాయకుడు అంటూ కొందరు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎన్నికల పోలింగ్ కు సమయం అసన్నమవుతుండటం, నామినేషన్ దాఖలు గడువు సమయం దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఖమ్మం కోసం జిల్లాలోని కీలక నేతలందరు విశ్వప్రయత్నాలు చేస్తుండగా, వారందర్ని ఒప్పించి అభ్యర్థిని ప్రకటించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే రోజుకో నేతను బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది.ఖమ్మం టిక్కెట్ ఆయనకేనా..?

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ సీటు దాదాపు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటిదాకా పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాయల నాగేశ్వరరావు , పోట్ల నాగేశ్వరరావు, వివిసి రాజా, కొత్త సీతారాములు, వి. హనుమంత్ రావు, లోకేష్ యాదవ్, మైనార్టీ కోట నుంచి ఎండీ.జావిద్ తదితరులు సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయం పై ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. కమ్మ, రెడ్డి, బీసీ కులాల ప్రతిపాదనలో మొదటిగా కమ్మ సామాజిక వర్గానికి కేటాయించాలని అనుకున్నప్పటికి, ఆ తరువాత జరిగిన సమీకరణాల్లో రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించారు. అంతకంటే ముఖ్యంగా మంత్రుల కుటుంబాలకు సీట్లు ఇవ్వొద్దని అదిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. దీంతో మల్లు నందిని, తుమ్మల యుగంధర్ కి అవకాశం లేదనే చెప్పాలి. ఇక రెడ్డి సామాజిక వర్గంలో ముమ్మరంగా ప్రయత్నం చేసిన వారిలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి టిక్కెట్ దాదాపుగా ఖరారు అయినట్లుగా అందరు అనుకున్నారు. టిక్కెట్ ప్రకటించడమే తరువాయి అని అనుకున్నారు. కానీ ఏం జరిగిందో తెలియదు.. మరో పేరు తెరపైకి వచ్చింది.. మరీ ఆయనేవ్వరు..? ఆయనకే ఎందుకు..?బరిలో %===..?

%ఖమ్మం పార్లమెంట్ సీటు దాదాపుగా ఖరారు అయినట్లుగా ప్రచారం జరుగుతోంది.




పార్టీకి విదేయుడు, స్థానికుడు కావడం, తండ్రి వారసత్వం, మంత్రికి స్వయానా బందువు కావడం ఆయనకు ప్లస్ అయినట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా మెలగడం, సీఎంకు మిత్రుడైనా వేం నరేందర్ రెడ్డి ప్రతిపాదించడం, నూకల నరేష్ రెడ్డిని, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని పార్టీలో చేర్పించడం లాంటి అనేక పరిస్థితులు ఆ నాయకుడికి కలిసి వచ్చినట్లుగా తెలుస్తోంది. అంతేకాకుండా కాంగ్రెస్ దిగ్గజం వరంగల్ లో తిరుగులేని ఆధిపత్యం వహించిన పెద్దాయన కు ఢిల్లీలో లాభియింగ్ ఉండటం, సోనియా, మల్లిఖార్జున ఖర్గే, డీకే శివకుమార్ లాంటి వాళ్ళకు ఆ పెద్దాయినతో పరిచయాలు ఉండటం ఆ నాయకుడికి కలిసి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో %===% కు టిక్కెట్ కన్ఫామ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో నామినేషన్ కు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారంఈ మేరకు ఈ రోజు సాయంత్రం %===% ఖమ్మంకు వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## చివరి వరకు ప్రయత్నంలో పొంగులేటి

ఖమ్మం టిక్కెట్ విషయంలో పొంగులేటి బ్రదర్స్ చివరి నిమిషం వరకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టిక్కెట్ విషయంలో ఢిల్లీ స్థాయిలో విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. చివరి నిమిషంలో నైనా పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టిక్కెట్ వస్తుందని పొంగులేటి అభిమానులు భావిస్తున్నారు. ప్రజలు కూడా పొంగులేటి ప్రసాద్ రెడ్డికి వస్తే మంచి మెజారిటీ వస్తుందని, సుమారు మూడు లక్షల మెజారిటీ వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. చివరి నిమిషంలో అయినా అదిష్టానం ఆలోచించాలని ఖమ్మం జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి అభిమానులు అధిష్టానంను కోరుతున్నారు. చూద్దాం..పొంగులేటి ప్రయత్నాలు ఫలిస్తాయా..? %===% కు టిక్కెట్ వస్తుందా..? వేచి చూడాల్సిందే..?

## చలో భువనగిరి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్జి చామలకిరణ్ కుమార్ రెడ్డి 21వతారీకు ఆదివారం రోజున నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని,అదేవిదంగా మునుగొడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారద్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్జి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు.ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొంటారు కాబట్టి చౌటుప్పల్ మున్సిపల్ పరిదిలో ఉన్న 20 వర్డ్ ల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఆద్యక్షులు సుర్వినరసింహా గౌడ్ కోరారు.

## భువనగిరి పార్లమెంట్ గడ్డ పై బిజెపి జెండా ఎగరాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ/నర్మెట్ట:

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నర్మెట్ట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో భువనగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు ఇంటింటికి వాల్ పోస్టర్ స్టిక్కర్ వేసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు వైకుంఠధామాలు,రైతు వేదికలు,సిసి రోడ్లు,ఇంటింటికి మరుగుదొడ్లు,ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్స్,స్వచ్ఛభారత్,సెగ్రిగేషన్ షెడ్స్ లాంటి అనేక కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంబంధించిన వివరాలు ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.భువనగిరి పార్లమెంట్ గడ్డ పై బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి కార్యకర్తలు రంగు మురళి గౌడ్,భైరగోని ఆంజనేయులు గౌడ్,అంకోజు ఆంజనేయులు చారి,బైకన్ రంజిత్,భైరగోని కుమార్ గౌడ్,భైరగోని రాకేష్ గౌడ్,రాయారపు అజయ్,రాయారపు రంజిత్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్తబుట్ట లో వేసినట్లే :ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

ఎంపీ ఎన్నికలు మనకు ఫైనల్ మ్యాచ్ లాంటివి బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్తబుట్ట లో వేసినట్లేశ్రీరాముడు మన అందరికీ దేవుడే బిజెపి వాళ్లకే కాదు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రాబోయే ఎంపీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు ఓటు వేస్తే చెత్త బుట్టలలో వేసినట్లేనని.. శ్రీరాముడు మనందరికీ దేవుడు బిజెపి పార్టీ వారికే మాత్రమే కాదని వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు శనివారం రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రేవల్లి, గోపాల్పేట రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎంఎల్ఏ మేఘారెడ్డి పాల్గొని అన్ని గ్రామాల, మండల నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు

గ్రామాల వారిగా నిర్వహించిన సమీక్షలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ పథకం మోసపూరితమైనదని ఎవరికైనా ఇంకా డబ్బులు రావాల్సి ఉంటే రెండు మూడు రోజులలో ఇప్పిస్తానని అన్నారు

తొందరలోనే రైతుబంధు అందరికీ జమ చేస్తామని, అదేవిధంగా పెన్షన్ 4000 అందిస్తామని, మహిళా సంఘాలకు 2500 రూపాయలు,3500 ఇండ్ల తో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు అదే విధంగా చనిపోయిన వారికి అందజేసే ఆర్థిక సహాయం ఎట్టి పరిస్థితుల్లోను ఆపమని కొంతమంది ఆపమని చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ప్రజలకు తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పు ఊబిలోకి తోసారని అన్ని గ్రామాలలో కమ్యూనిటీ హాల్స్ సగంలో వదిలేసారని మండలం మొత్తానికి 25 డబల్ బెడ్ రూమ్ లు మాత్రమే ఇచ్చారన్నారు. వాటన్నింటిపై ప్రజలను దోచుకుని తిన్నవారితో వాటిని కక్కిస్తామని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ బహుజనుల ఆత్మవిశ్వాసం పై దెబ్బకొట్టి నేడు దొరల గడీలలో దూరాడని అతనికి సరైన సమాధానం చెప్పాలని ప్రజలకు సూచించారు బిజెపి పార్టీ అక్షింతల పార్టీ అని రాముడు అందరికీ దేవుడని వారు కొత్త రాముడిని తెచ్చినట్లు అతి చేస్తున్నారని



అన్నారు రాబోయే రోజులలో నిజాయితీగా పార్టీ కోసం కష్టపడిన వారికే సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ పదవులు దక్కుతాయని పోయిన ఎన్నికలలో నన్ను గెలిపించి సెమీఫైనల్ గెలిచామని వచ్చే ఎన్నికలు ఫైనల్ మ్యాచ్ లాంటివని ప్రజలందరూ మల్లు రవిని 40 వేల భారీ మెజార్టీ అందించాలని వారిని కోరారు. అద్భుతంగా కార్యక్రమం ఏర్పాటుచేసిన చెన్నారం గ్రామస్తులను సమావేశంలో మాట్లాడిన మహిళలను యువకులను నాయకులను అభినందించారు గొల్లపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మేఘ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారుఅనంతరం అన్ని గ్రామాల నాయకులు మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి రేవల్లి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు యాదవ్ గోపాల్పేట టౌన్ అధ్యక్షుడు శివన్న ఆర్టిఐ చైర్మన్ వివిధ స్థాయిలలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అనునిత్యం అందుబాటులో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్..



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ని శనివారం తన నివాసం వద్ద పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# వైకుంఠపతికి నివాళులర్పించిన ఉద్యమకారులు..

**- జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్**

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రం కోసం 1530 రోజులు నిరాహార దీక్ష శిబిరాన్ని నడిపిన పారుపల్లి వైకుంఠపతి 8వ వర్ధంతి సందర్భంగా మరియు భూహక్కులు , దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన ఇంద్రవెల్లి అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,, సుల్తానాబాద్ మండల కేంద్రంగా ఉద్యమాన్ని ఉధృతంగా చేసి ఎంతోమంది ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చిన చరిత్ర వైకుంఠపాతి అన్నది అని అన్నారు వారి ఆశయాలను ముందుకు తీసుకపోతామని అన్నారు మరియు పోలీసు తూటాలకు నెత్తురోడి , మరో జలియన్ వాలా బాగ్ లా మారిన ఇంద్రవెల్లి అమరవీరుల ఉద్యమ త్యాగాలకు నిదర్శనం అని అన్నారు ఈ



కార్యక్రమంలో గాజుల శివశంకర్ , కర్ర లక్మరెడ్డి , జిగురు రాజేందర్ , గుండేటి కిటస్వామి , కందుల అశోక్ , చోపరి రాజయ్య , కర్క మోహన్ రెడ్డి , మేకల సమయ్య , అత్తెపల్లి రాజు , సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాహనాల విస్తృత తనిఖీలలో
## 15 లక్షల 40,500/-రూపాయలు స్వాధీనం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు పరిస్థితిలు నిర్వహించగా వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4,27,500/- వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,50,00/- , గోపాల్పేట పోలీస్ స్టేషన్ చెక్పోస్ట్ నందు 3,90,000/- పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/- పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల %చీఎ% 44 దగ్గర వాహనాల 53000/- , ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 1,11,000/-, మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 60,000/-, శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,49,000/-, అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో 1,00,000/- రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగినది. ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం , 15,40,500/- రూపాయలు పట్టుకోవడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలిపారు

## ప్రధాని మోదీ ఆధ్వర్యంలో
## దేశం ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా గుర్తింపుఅని అయన అన్నారు.శనివారం ఉదయం మార్నింగ్ వాక్లో భాగంగా అచ్చంపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో పర్యటించిన పోతుగంటి రాములు.. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఎన్టీఆర్ స్టేడియం, పబ్లిక్ క్లబ్, టీ స్టాల్స్ వద్ద ప్రజలను కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తన తనయుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్ను గెలిపించమని కోరారు.

అలానే ప్రధాని మోదీ ఆధ్వర్యంలో భారతదేశం ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో 400 సీట్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రధాని మోడీ, తన తనయుడు భరత్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాగా నాగర్ కర్నూల్ అభివృద్ధి కోసం యువకుడు అయిన భరత్ ప్రసాద్ను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోక్తాలా రేణయ్య, మంగ్య నాయక్, మండి కారి బాలాజి, శ్రీను నాయక్, పల్సా గోపాల్ యాదవ్, చందు లాల్ చౌహాన్, కృష్ణ చారి, అఖిల్, అమర్ పాల్గొన్నారు.

## పర్ణశాలలో దొంగలతోపు ఉత్సవం




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

శ్రీ సీతారాములు సంచరించిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి తెప్పోత్సవం, తిరువీధి సేవ అనంతరం చోరోత్సవం (దొంగలతోపు ఉత్సవాన్ని) కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు ఈ దొంగలతోపు కార్యక్రమం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ ఇన్చార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమార్ ఆచార్యులు, రామభద్రాచార్యులు, సీతారామానుజాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజ చార్యులు, నరసింహచార్యులు పాల్గొన్నారు.



# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం







-గిరిజన లంబాడీలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

- గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రంలో

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గిరిజనులు సంపూర్ణ మద్దతు తెలియజేసి, ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత రవీందర్ నాయక్ పాల్గొని గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం గిరిజనులను అన్యాయానికి గురిచేసిందని గిరిజనుల అభివృద్ధిని పక్కన పడేసిందని అలాంటి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో బొంద పెట్టాలని కాంగ్రెస్ పార్టీకి గిరిజన బిడ్డలు పెద్ద మొత్తంలో ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ హయంలో నియంత పాలన కొనసాగిందని దానికి మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు బొంద పెట్టడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన బిజెపికి వేసినట్లేనని,అనేక హామీలు ఇచ్చి ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ఏ హామీని నెరవేర్చకుండా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పది సంవత్సరాలలో 10 లక్షల ఉద్యోగాలు కూడా సరిగా ఇవ్వలేదని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపాధిని దూరం చేయడం జరిగింది.అడవి హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా చర్యలు తీసుకున్నారని కార్పొరేట్ శక్తులకు అటవి సంపదను, వనరులను దోచిపెట్టే విధంగా అనేక చర్యలు బిజెపి ప్రభుత్వం చేసిందని అలాంటి పార్టీకి తెలంగాణ ప్రజలు గిరిజన బిడ్డలు ఎవరు ఓటు వేయకూడదని తెలియజేశారు, అదే విధంగా రాష్ట్రపతి గిరిజన మహిళ ద్రౌపది ముర్ముని పార్లమెంటు ప్రారంభోత్సవానికి పిలవకపోవడం గిరిజనులను అవమానించడమేనని రామ మందిరం ప్రారంభోత్సవానికి సినీ ప్రముఖులను, కార్పొరేట్ కంపెనీల అధినేతలను పిలిచిన బిజెపి ప్రభుత్వం కనీసం రాష్ట్రపతి గిరిజన మహిళ కావడం చేతనే ఆహ్వానం పంపలేదని, గిరిజనులను దూరం పెట్టే బిజెపి పార్టీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణలో, దేశంలో గిరిజనుల ఓట్లను అడుగుతారని రాజ్యాంగం ఉండాలన్న, ప్రజల హక్కులు కాపాడాలని బిజెపి పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని శరత్ నాయక్ పేర్కొన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 12 శాతం ఉన్న గిరిజన జనాభాలో దాదాపు తొమ్మిది శాతం పైగా ఉన్న గిరిజన లంబాడీలకు మంత్రిమండలిలో అవకాశం కల్పించాలని ఆ విషయంపై ప్రచార బహిరంగ సభలలో ఎక్కడైనా బహిరంగంగా ప్రకటించాలని విన్నవించడం జరిగింది. కాబట్టి దేశంలో ఇండియా కూటమి అధికారంలో రావాలంటే రాష్ట్రంలో 17 స్థానాలలో గిరిజన బిడ్డలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించడంలో ప్రముఖ భూమిక పోషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, మహిళా అధ్యక్షురాలు అనూష ,ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్,సైఫాబాద్ అధ్యక్షులు మౌలాల్, నరేందర్ నాయక్, రాజశేఖర్ , నరేందర్ పవార్, సతీష్, గణేష్ ,మోహన్ ,లింగ తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం పూర్తి అయ్యే వరకు త్రాగునీటి సరఫరాకు చర్యలు.....

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



వేసవికాలం పూర్తి అయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ సరిపడా త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భగవత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మిషన్ భగీరథ ఈ. ఈ. మధుసూదన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న తాగునీటి సరఫరా ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సాధించాలని సమస్యలు తలెత్తినట్టయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం కింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరా పై ప్రతిరోజు నివేదిక అందించాలని తెలిపారు. నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్ లైన్ లీకేజీ సమస్యలు, బోర్ వెల్ ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరా పునరుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వచ్చే 3 నెలల్లో ప్రతి ఇంటికి నీటిని అందించేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే......
# ఈ దేశానికి శ్రీరామరక్ష



-కాంగ్రెస్ జిల్లా పార్టీ
అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే భారతదేశానికి శ్రీరామరక్ష అని, భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, నిలబడాలంటే గాంధీ కుటుంబమే ఈ దేశానికి అండ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలో కే.లక్ష్మీపురం గ్రామంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినిల్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద విధానాలు ఈ దేశానికి ఎంతో ప్రమాదకరమని భారత సంపదను కార్పొరేటర్లకు దారాదత్తం చేస్తున్న బిజెపిని ఓడించాలని అన్నారు. ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా అత్యంత దారుణ హత్యకు గురైన కన్నాయిగూడెం ఎంపీటీసీ వరుస బాలకృష్ణ భౌతికకాయాన్ని వారి స్వగృహమైన కొత్త మారేడుబాకా గ్రామంలో సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో టిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా %ూజ% సెల్ చైర్మన్ చింతిరాల రవి కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ , సీనియర్ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, కనుబుద్ది దేవా, చీరపు అప్పల రెడ్డి, నటరాజు స్వామి, డింగి. సందీప్ రెడ్డి, వేమన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రాంగణంలో తెలుగు రాష్ట్రాల తీరు

ఎన్నికల ప్రాంగణంలో తెలుగు రాష్ట్రాల తీరుభారత రాజకీయాల్లో అతికీలకమైన ఎన్నికల పోరాటం ప్రారంభమైంది. **102** నియోజకవర్గాల్లో ఓటర్లు తీర్పునిచ్చేశారు కూడా. అతిచిన్నదైన లక్షద్వీప్‌లో **82** శాతం అత్యధిక ఓటింగు నమోదైంది. 'ఇండియా', ఎన్‌డిఎల మధ్య హోరాహోరి పోరాటం జరిగే బీహార్‌లో బాగా తక్కువగా **48.8**శాతం, తమిళనాడులో **69.4** శాతం పోలింగ్ జరిగింది. తీవ్రమైన ఎండల మధ్య కూడా ఓటర్లు ఎంతో ఆసక్తి చూపించారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం పదిరాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్ ఘట్టం ముగిసింది. తెలుగు రాష్ట్రాలతో సహా ఇంకా పోలింగ్ జరగాల్సివుండగా నామినేషన్ల ఘట్టం ప్రారంభమైంది, వైసీపీ, ఎన్‌డిఎ, ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ తదితర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు కూడా. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌పై రాయిదాడి ఘటనతో రెండు ప్రధానపార్టీల వేడెక్కిన వాగ్వాదాలు, వివేకానందరెడ్డి హత్య ఆరోపణల చర్చపై కడప కోర్టు ఆంక్షలు, తెలంగాణ సీఎం రేవంత్, కేసీఆర్ ఆరోపణలు వీటిమధ్యనే ప్రజలు తీర్పునకు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల తర్వాతా ఎన్‌డిఎ కూటమిలో అభ్యర్థుల మార్పులు చేర్పులు సాగుతున్నాయి. వైసీపీ విషయంలో బయటకు పెద్దగా కనిపించకపోయినా అసంతృప్త నేతలు అటూ ఇటూ మారడం నిరంతర ప్రక్రియగా తయారైంది. మౌలిక విధానాలు సమస్యల విషయంలో నిబద్ధతకంటే తమ అవకాశాలు, టికెట్లను బట్టి ఆయా నేతలు మారుతున్నారు గనక నామినేషన్ల ఉపసంహరణ దాకా ఈ ప్రహసనం సాగుతూనే వుంటుంది.


పోలికలు, తేడాలు

ఏపీలో వైసీపీ, టీడీపీ, జనసేన మూడూ ప్రధాని మోడీకి లోబడిపోయిన పార్టీలే కాగా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ జరుగుతోంది. బీఆర్‌ఎస్ నాయకులు చాలామంది కాంగ్రెస్‌లో చేరి అభ్యర్థులుగా వుండగా బీజేపీలోనూ కొందరు చేరారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది తామేనని రెండేండ్ల కిందటే హడావుడి చేసి సీట్లు మాత్రం పెంచుకున్న బీజేపీ ఇప్పుడు కూడా తమకు అత్యధిక స్థానాలు వస్తాయని చెప్పు కుంటున్నది. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపయినర్ హోదాలో పర్యటిస్తూ ప్రధానంగా బీఆర్‌ఎస్‌కి సవాళ్లు విసురసుతూ బీజేపీని కూడా విమర్శిస్తున్నారు. విచిత్రంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బీజేపీలో చేరతారని విడ్డూరపు ఆరోపణ వినిపిస్తున్నారు. ఈ ప్రభుత్వం ఉండబోదని జోస్యం చెప్పడంలో మాత్రం బీజేపీ, బీఆర్‌ఎస్ ఒకటిగానే వ్యవహరిస్తున్నాయి. తాను తలుపులు తీస్తే బీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ ఒక అవగాహనకు వచ్చి అభ్యర్థులను నిలబెట్టాయి. తెలంగాణలో కూడా కాంగ్రెస్ సీపీఐ(ఎం)తో చర్చలు జరిపింది. కలిసి పోరాడేందుకు సుముఖత వ్యక్తమైంది. రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు పోలింగ్ గనక సమన్వయం కోసం అధికారులు కొన్ని ఏర్పాట్లు చేసినట్లు కనిపిస్తున్నది. ఎందుకంటే తెలంగాణలో మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో వున్న ఏపీ ఓటర్లనూ తెలుగు ఓటర్లనూ కూడా ఈ ఎన్నికల్లో ఉపయోగించే వ్యూహాలపై టీడీపీ, వైసీపీల మధ్య ఆరోపణల యుద్ధం జరిగిన నేపథ్యంలో, జీహెచ్‌ఎంసీ ప్రాంతంలో బీఆర్‌ఎస్ అత్యధిక స్థానాలు తెచ్చుకున్న రీత్యా ఈ ఏర్పాటు ప్రాధాన్యత సంతరించుకుంటున్నది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ కొయంబత్తూరు వెళ్లి బీజేపీ అభ్యర్థి అన్నామలై తరపున ప్రచారం చేశారు గాని తెలంగాణలో వారు ఒక వైఖరి తీసుకోలేదు.అలాగే జనసేన.

బీఆర్‌ఎస్‌కూ వైసీపీకి సత్సంబంధాలుం డటంతో ముఖ్యమంత్రి జగన్ కాలుకు గాయమైన కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లారు గానీ తనకు అభినందనలు తెల్పలేదని రేవంత్ రెడ్డి బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఏపీలో ఏమి జరుగుతుందనే దానిపై తాము మాట్లాడబోమని కేటీఆర్, హరీశ్‌రావు వంటివారు ప్రతిస్పందించారు. రెండురాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితిలో తేడాలు పోలికల తీరిది.

సమస్యలు వదిలి ఉద్రిక్తతలతో..

విభజన తర్వాత మూడోసారి ఎన్నికలు జరుగుతున్న ఏపీలో ఎవరు అధికారంలోకి వస్తారనే దానిపైనే ఇప్పుడు అందరిదృష్టి కేంద్రీకృతమైంది, ఎన్నికల సర్వేలు రకరకాలుగా వస్తుంటే ఎవరివైపు వస్తే వారు మురిసిపోతూ మిగిలినవి పెయిడ్ సర్వేలని




ఈసడిస్తున్నారు. దేశవ్యాపితంగా బీజేపీ అనుకూల సర్వేలు గుప్పిస్తున్న బడామీడియా ఇక్కడ మాత్రం రెండు రకాలుగా వ్యవహరిస్తున్నది. తెలుగు మీడియా ఎలాగూ రెండుగా విడిపోయి చాలా కాలమైంది. అందుకే ఏ సందర్భమైనా, ఏ సమస్య అయినా వారు ఒకలా వీరు ఒకలా ఇస్తారనేది ప్రజలకు అర్థమైపోయింది. వాస్తవానికి ప్రజాశక్తి, విశాలాంధ్ర వంటివి మాత్రమే తమ పరిధిలో అవకాశం మేరకు ఇరుపక్షాల సమాచారం విశ్వసనీయంగా ఇస్తున్నాయి. రెండు పాలకపార్టీల యుద్ధంలో బూతులు రాళ్ల చుట్టూ తిరగడమే సరిపోతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్య సరైనదే. ఈ క్రమంలో రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు, కేంద్రం వివక్ష నిర్లక్ష్యం వంటివాటి వూసే లేకుండా పోయింది. ఇరు శిబిరాలూ మోడీకి అనుకూలమే గనక తమను తాము తిట్టుకోవడానికే పరిమితమవుతున్నారు. సీపీఐ(ఎం) ఇరు శిబిరాలకు అనేక ప్రశ్నలు సంధించినా ఎవరూ స్పందించిన పాపాన పోలేదు. ఇరు పక్షాలూ ఇంతవరకూ ఎన్నికల ప్రణాళికలు కూడా విడుదల చేసింది లేదు. మోడీ సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికలకు వెళుతున్నామని చెప్పిన ఏపీ ఎన్‌డిఎ ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే అవకాశం వుండదేమో, ఎందుకంటే అప్పుడు ప్రత్యేకహోదా,పోలవరం,రాజధాని,విభజన సమస్యలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై హామీలివ్వాలి. పదేండ్లు పూర్తవుతున్నాయి గనక ఆ హామీలకు కాలం చెల్లిపోతుందనే భయాందోళనలూ వున్నాయి. ఇన్నేండ్లలో వాటిని ఘోరంగా ఉపేక్షించిన కేంద్ర బీజేపీ ఇప్పుడు స్పందిస్తుందనే ఆశ ఏ కోశాన లేదు. ప్రజల్లో దానికి ఆదరణా లేదు. తమకు ఉమ్మడి ప్రణాళిక ఇచ్చే ఆలోచన లేదని బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇప్పటికే ప్రకటించేశారు కూడా. ఇద్దరం కలసి ప్రణాళిక అన్న జనసేన, టీడీపీ కూడా ఆరు గ్యారంటీలతో ఆగిపోయాయి. ఇక ముఖ్యమంత్రి రూ.**2**లక్షల **70**వేల కోట్ల పథకాల నగదు బదిలీ గురించే ప్రచారం చేసుకుంటున్నారు.దీర్ఘకాల పథకాలు, అయిదేండ్లలో అమలు కాని హామీలు ప్రాజెక్టుల వంటివాటిపై మాట్లాడటం లేదు.సంక్షేమ పథకాలు మంచివైనా ఉపాధి, ఉత్పత్తి పెంపు వంటివాటిపై స్పందనే లేదు. దీనిపై ప్రజల్లో ప్రశ్నలు రావడంతో తామే ఎక్కువ పెట్టుబడులు తెచ్చామని ఈ మధ్య ప్రచారం ఎత్తుకున్నారు. పేదలకు సంక్షేమ పథకాల గురించే చెబుతూ అదానీ వంటివారికి అపారమైన అవకాశాలు, వనరులు కట్టబెట్టిన సంగతి కప్పిపుచ్చుతున్నారు.ముగ్గురి మధ్య పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టంభనలో పడేశారు. ప్రాణోప్రదమైన విశాఖ ఉక్కు ప్రయివేటీకరణపైన కూడా గట్టి వైఖరి లేదు. ఈ సమయంలోనే దాని పీకనులిమేందుకు కుట్రలు జరుగుతుంటే మూడుపార్టీలు పెదవి మెదపలేదు. గెలిస్తే విశాఖ పాలనా రాజధానిగా అక్కడే ప్రమాణస్వీకారం చేస్తానంటున్నా, అర్థంతరంగా ఆగిపోయిన అమరావతి భవిష్యత్తు ఊసెత్తడం లేదు. రాష్ట్రం అప్పులభారం ఆందోళన కలిగిస్తుంటే వైసీపీ మాట్లాడదు, రూ.కోటిన్నర కోట్ల అప్పులు చేసిన కేంద్రం గొప్పదైనట్టు ఎన్‌డిఎ కబుర్లు చెబుతున్నది. వ్యవసాయం, ఉపాధిహామీ వృత్తిదారుల మనుగడ,పట్టణాల సదుపాయాలు వంటి అనేక సమస్యలు చర్చకు నోచుకోలేదు, ఇరువైపులా వున్న మీడియా అంతకుమించి సోషల్ మీడియా నిరర్థక వివాదాలను పాక్షిక కోణాలను భూతద్దంలో చూపుతూ ఎజెండానే పక్కదోవ పట్టిస్తున్నది.బాధ్యత గల సీనియర్ నాయకులు, అధికార హోదాల్లో వున్నవారు కూడా సంయమనం చూపకపోగా ఈ ధోరణులనే ఎగదోస్తూ వస్తున్నారు. ఏపీలో పరాకాష్టకు చేరిన ఈ తిట్లపురాణం తెలంగాణలోనూ కొనసాగుతున్నది. విధానపరమైన విశాల జనరాశులకు సంబంధించిన విస్తృత అంశాలు తెరమరుగైపోతున్నాయి. ఇక లౌకికతత్వం,సమాఖ్యతత్వం, రాష్ట్రాల హక్కులు,సామాజిక న్యాయం వంటివి ప్రస్తావనకే రావడం లేదు. సోషల్ జస్టిస్‌కు భిన్నంగా ఒకప్పుడు బీజేపీ సిద్ధాంతకర్త గోవిందాచార్య తీసుకొచ్చిన సోషల్ ఇంజనీరింగ్ఇప్పుడు పాలకపార్టీల మంత్రజపమైంది. విచిత్రంగా మంద కృష్ణ మాదిగ వంటివారు వర్ణవ్యవస్థను సమర్థించే సంఘపరివార్ ప్రధాని దళితోద్ధారకుడని భజన చేస్తున్నారు. ఏపీ రాజకీయ రంగం ఎప్పటికంటే ఎక్కువగా కులాల కుంపట్లు చూస్తున్నది.అంతర్వేది నుంచి రామతీర్థం దాకా బీజేపీ ఏపీలో రగిలించాలని చూసిన మత రాజకీయాలు ప్రజలు ఆదరించకపోవడం మాత్రం స్వాగతించదగినది.అదే హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీ, బీజేపీ కార్పొరేట్ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత పోటీలో సంఘ పరివార్ మతతత్వ పైత్యం గుమ్మరిస్తూంటే మజ్లిస్ తన తరహా ఆరోపణలు చేస్తున్నది.నిజానికి సికింద్రాబాద్‌లోనూ కిషన్‌రెడ్డిపై అసంతృప్తి పెరిగిందనే మాట వినిపిస్తోంది.

నా సర్వే నా ఇష్టం!

అభ్యర్థుల ఎంపిక దశలోనే వైసీపీ ముందే మల్లగుల్లాలు పడి దాదాపు సగం మందిని రకరకాలుగా మార్చింది. ఇక బీజేపీ వెంటబడి మరీ నేరుగా పొత్తుపెట్టుకున్న టీడీపీ,జనసేన సీట్ల పంచాయితీ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. వైనాట్ **175** అని జగన్ ప్రచారం,**165** వస్తాయని చంద్రబాబు అతిశయాల మధ్య ఇరుపక్షాలు కూడా వాస్తవంలో **110-120**కి అటూ ఇటుగా తెచ్చుకుంటే పదివేలని పాచికలేస్తున్నాయి.తెలంగాణలోనైతే పదిస్థానాలకు పైగా తెచ్చుకుంటేనే రేవంత్ సర్కారు స్థిరపడుతుందనే భావన వుంది.

**129** స్థానాలున్న దక్షిణ భారతంలో గతంలో **25** మాత్రమే తెచ్చుకున్న బీజేపీ ఇప్పుడు వాటిని కూడా నిలబెట్టుకునే అవకాశం లేదనేది స్పష్టమవుతున్నది. క్షేత్రస్థాయిలో ప్రచారంలో పాల్గొంటూ ప్రజలను కలుసుకుంటున్న సీనియర్ నాయకులు, పరిశీలకులకు కొన్ని అంచనాలు స్థూలంగా వున్నా వాటిని ఎన్నికల ముందు వెల్లడించడం లేదు. ఎవరి సర్వేలు ఎవరు నమ్మే పరిస్థితి దేశంలో లేదని రాజ్‌దీప్ సర్దేశాయి సూటిగానే చెప్పేశారు. కనుక ప్రజల సమస్యలపై సమగ్రమైన వైఖరితో ప్రచారం చేయడం, ఎన్నికల పోరాటాన్ని ప్రశాంతంగా ముగిసేటట్టు చూడటం ఇప్పుడు కర్తవ్యం. తుదితీర్పు ప్రజలే ఇస్తారు.